విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

బుధవారం 05 ఫిబ్రవరి 2025 8 పేజీలు

డీజీపీని కలిసిన రెడ్ శాండర్స్ టాస్క్ ఫోర్స్ ఎస్పీ

వివరాలు 2లో

కూటమిదే....

డిప్యూటీ మేయర్ పీఠం

- ఉత్కంఠ పోరులో ఆర్‌సీ మునికృష్ణ ఎన్నిక
- కూటమి నేతల సంబరాలు
- భూమనను కలిసి క్షమాపణలు కోరిన కార్పొరేటర్లు

వివరాలు 2లో

విశాలాంధ్ర -తిరుపతి:

తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఎన్నికలో ఉత్కంఠకు తెరపడింది. డిప్యూటీ మేయర్ పోస్టును టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి కైవసం చేసుకుంది. టీడీపీ తరపున గెలిచిన ఏకైక కార్పొరేటర్లలో ఆర్‌సీ మునికృష్ణ డిప్యూటీ మేయర్‌గా ఎన్నికయ్యారు. ఎలాగైనా తిరిగి ఆ స్థానాన్ని నిలబెట్టుకోవాలని విశ్వప్రయత్నాలు చేసిన వైసీపీకి ఓటమి తప్పలేదు. హైకోర్టు ఆదేశాలతో వైసీపీ నేతలకు పోలీసులు భద్రత కల్పించారు.

ఎర్ర జెండా పోరాటాల ఫలితంగానే భూములు వచ్చాయి

కన మనంబేడు భూములను పేదలకు ఇళ్ల స్థలాలుగా పంచాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి డిమాండ్

2

విశాలాంధ్ర-వెదురుకుప్పం:

సామాన్యుని అస్త్రం సమాచారహక్కు చట్టానికి కొందరు అధికారులు తూట్లు పొడుస్తున్నారు.పారదర్శకంగా పాలన అందించాలనే ప్రభుత్వ లక్ష్యాలను కొందరు ఉద్దేశ్యపూర్వకంగా నీరుగారుస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికార యంత్రాంగం తమ అధికారాలను వినియోగించుకుంటూ పౌరుల హక్కులను,చట్టాలను పరిరక్షించాల్సి ఉంది.కానీ క్షేత్రస్థాయిలో పూర్తిగా అమలు కావడం లేదనడానికి కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం కోసం చేసుకున్న దరఖాస్తులు నిర్దేశించిన గడువు మించి నెలలు గడిచిపోతున్నా సమాచారానికి నోచుకోని దరకాస్తులే ఉదాహరణ.

స.హ చట్టానికి...

తూట్లు..?!

వందల్లో దరఖాస్తులు పెండింగ్ ● పర్యవేక్షణ కొరవడి చట్టానికి తిలోదకాలు

● కలెక్టర్ ఆదేశాలు పట్టించుకోని అధికారులు

● వెదురుకుప్పం తహసీల్దార్ కార్యాలయంలో దుస్థితి

2



తిరుమలలో...

ఘనంగా రథసప్తమి వేడుకలు

2లో

- సప్త వాహనాలపై శ్రీవారు

తూట్లు..?!

(మొదటి పేజీ తరువాయి) కాగా జిల్లా ఉన్నతాధికారులు పర్యవేక్షణ కొరవడి,పర్యవేక్షణ లోపం కారణంగా సామాన్య జనం ఇబ్బందులు ఎదుర్కొంటున్న దుస్థితి.అసలేం జరిగిందంటే... వెదురుకుప్పం తహసీల్దార్ కార్యాలయం పరిధిలో సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు చుక్కలు చూపిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. చట్టం ప్రకారం దరకా స్తుదారునికి 30 రోజుల్లో ఇవ్వాల్సిన సమాచారం సుమారు 3 నుంచి నాలుగు నెలలు గడిచినా సమాచారం ఇవ్వకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని లబ్ధిదారులు వాపోతు న్నారు.కొందరు లబ్ధిదారులు పాల నాధికారికి పిర్యాదు చేయగా తక్షణం సమాచారం దరఖాస్తుదా రులకు అందించాలని ఆదేశాలు ఇచ్చినా వెదురుకుప్పం రెవెన్యూ అధికారులు పట్టించుకోక పోవడం విశేషం.ఈ క్రమంలో సు మారు 100 దరఖాస్తులు కుప్పలుగా పెండింగ్ లో ఉన్నట్లు చెబుతు న్నారు.సామాన్యుల హక్కులకు చట్టాలకు భంగం కలిగిస్తూ సమాచార హక్కు చట్టానికి తూట్లు పొడుస్తున్న పరిస్థితి పై మండ "పడుతున్నాయి.ఇదే విషయమై వెదురుకుప్పం తహసీల్దార్ రమేష్ బాబు వివరణ కోరగా దరఖాస్తులు గడువు ముగిసి పెండింగ్ లో ఉన్న మాట వాస్తవమే.ఈ దరఖాస్తులు పరిశీలన భాధ్య తలు సీనియర్ అసిస్టెంట్ కు అప్పగించమన్నారు. అయితే అతను చెయ్యకపోవడం వల్ల సకాలంలో అందించలేకపోయామన్నారు.చిత్తూరు ఆర్డీఓ శ్రీనివాసులు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ద్వారా చేసుకున్న దరఖాస్తులు 30 రోజుల్లో సమాచారం అందించాల్సిందే అన్నారు.లేని పక్షంలో తమకు అప్పీల్ వేసుకోవాలని సూచించారు.ఇదే విష యమై వెదురుకుప్పం తహశీల్దార్ ను వివరణ కోరి తగు చర్యలు తీసుకుంటామని వివరించారు.

డిప్యూటీ మేయర్ పీఠం

(మొదటి పేజీ తరువాయి) మొత్తం 21 మంది వైసీపీ కార్పొరేటర్లను పోలీసులు సమావేశ మందిరానికి పంపించారు. మరో వైపు కూటమికి సంబంధించిన 26 మంది సభ్యులు సైతం ప్రత్యేక వాహనంలో సమావేశ మందిరానికి చేరుకున్నారు. వైసీపీ అభ్యర్థిగా కార్పొరేటర్ లడ్డూ భాస్కర్ పేరును మేయర్ శిరీష, కార్పొరేటర్ రాధాకృష్ణ ప్రతిపాదించారు. టీడీపీ అభ్యర్థిగా ఆర్సీ మునికృష్ణ పేరును ఎమ్మెల్యే ఆరణి శ్రీని వాసులు, కార్పొరేటర్ అన్నా అనిత ప్రతిపాదించారు. ఓటింగ్‌లో వైసీపీ అభ్యర్థికి 21 ఓట్లు పడగా, టీడీపీ అభ్యర్థి మునికృష్ణకు 26 ఓట్లు వచ్చాయి. దీంతో మునికృష్ణ గెలుపొందినట్లు ఎన్నికల అధికారి శుభం బన్సల్ ప్రకటించారు. ధ్రువీకరణ పత్రం అందించారు. దీంతో టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు రోడ్లపైకి వచ్చి టపాసులు పేల్చుతూ.. స్వీట్లు పంచుకుంటూ సంబరాలు చేసుకున్నారు.

సిపాయి కిడ్నాప్ కలకలం: తిరుపతిలో మంగళవారం సైతం హైడ్రామా నడిచింది. ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యంను కూటమి నేతలు కిడ్నాప్ చేశారని భూమన కరుణాకరరెడ్డి, భూమన అభినయ్ రెడ్డి, తిరుపతి ఎంపీ గురుమూర్తి ఆరోపించారు. అయితే కొద్ది సేపటికే ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం వీడియో విడుదల చేశారు. అనారోగ్యంగా కారణంగా తాను ఆస్పత్రిలో చేరానని, చికిత్స తీసుకుంటున్నానని ఆందోళన చెందాల్సిన అవసరం లేదంటూ వీడియో విడుదల చేశారు. డిప్యూటీ మేయర్ ఎన్నిక సందర్భంగా పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా 144 సెక్షన్ సెక్షన్ విధించారు. 30 యాక్ట్ అమలు చేశారు. సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచారు.

భూమనను కలిసి క్షమాపణలు చెప్పిన కార్పొరేటర్లు: సోమవారం అదృశ్యమైన వైసీపీ కార్పొరేటర్లు అనీష్, అనిల్, మోహన్ కృష్ణ యాదవ్, అమరనాథ్ రెడ్డి మంగళవారం భూమన కరుణాకరరెడ్డిని కలిసి క్షమాపణలు కోరారు. తమను బెదిరించి కూటమికి ఓట్లు వేయించారని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పు అయిందంటూ క్షమాపణ కోరారు. కూటమి నేతలు తమపై భౌతికంగా దాడి చేసి, ఇబ్బందులు పెట్టారని, ఓటు వేయకుంటే ఇబ్బందులు తప్పవని హెచ్చరించారని చెప్పుకొచ్చారు. జరిగిన పరిస్థితులు అర్థం చేసుకుంటారని, పశ్చాత్తాపంతో కరుణాకర్ రెడ్డి వద్దకు వచ్చినట్లు చెప్పారు. తామంతా వైసీపీ తరపున గెలిచామని, తప్పని సరి పరిస్థితుల్లో కూటమికి మద్దతు ఇవ్వాల్సి వచ్చిందంటూ వాపోయారు.

ఘనంగా రథసప్తమి వేడుకలు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : రథసప్తమి వేడుకలు తిరుమలలో అంగరంగ వైభవంగా ఆరంభం అయ్యాయి సూర్యజయంతి సందర్భంగా సప్త వాహనాలపై ఊరేగనున్నారు శ్రీవారు సూర్యప్రభ వాహనంతో ఈ ఉత్సవాలు మొదలయ్యాయి ఈ తెల్లవారు జామున తిరుమల ఆనంద నిలయం వాయువ్య దిశలో ఉన్న మెదరమెట్ల మూలలో తొలుత సూర్య ప్రభ వాహనాన్ని ఊరేగింపుగా తీసుకొచ్చారు సరిగ్గా 6:38 నిమిషాలకు సూర్య కిరణాలు వాహనాన్ని తాకాయి దీనితో ఒక్కసారిగా గోవిందుడి నామస్మరణతో తిరుమలగిరిలు మార్మోగిపోయాయి ఆ వెంటనే అర్చకులు మలియప్ప స్వామి వారికి ప్రత్యేకంగా హారతి ఇచ్చారు నివేదనను సమర్పించారు తిరిగి వాహన సేవ ప్రారంభమైంది ఉదయం 9 గంటలకు చిన్న శేష వాహన సేవ 11 గంటలకు గరుడ వాహనంపై శ్రీవారు దర్శనం ఇవ్వనున్నారు మధ్యాహ్నం 1 నుండి 2 వరకు హనుమంత వాహనం 2 నుండి 3 గంటల వరకు చక్రస్నానం సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు కల్పవృక్ష వాహనం సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు సర్వభూపాల వాహనం రాత్రి 8 నుంచి 9 గంటల వరకు చంద్రప్రభ వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు రథసప్తమి వేడుకల నేపథ్యంలో తిరుమల పోలీస్ అధికారులు 2,250 మంది భద్రతా సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు మాడ వీధుల్లోని గ్యాలరీల్లో భక్తులకు అందుతున్న సౌకర్యాలను పర్యవేక్షించేందుకు సీనియర్ అధికారులకు విధులు కేటాయించారు గ్యాలరీల్లో భక్తులకు అన్నప్రసాదాలు పాలు త్రాగునీరు పంపిణీ చేశారు.

డీజీపీని కలిసిన రెడ్ శాండర్స్ టాస్క్ ఫోర్స్ ఎస్పీ

విశాలాంధ్ర - తిరుపతి : నూతన ఏపీ డీజీపీగా భాధ్యతలు చేపట్టిన శ్రీ హరీష్ కుమార్ గుప్త గారిని ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ (ఆర్ఎస్ఏఎస్‌టీఎఫ్) ఎస్పీ శ్రీ పీ. శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీజీపీ గారికి టాస్క్ ఫోర్స్ పనితీరు గురించి ఎస్పీ గారు వివరించారు. ఆపరేషన్స్ లో చేపడుతున్న కూంబింగ్ వివరాలు, సాంకేతికంగా తీసుకుంటున్న చర్యలు గురించి తెలియజేశారు. ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టడానికి మరింతగా కృషి చేయాలని డీజీపీ సూచించారు.

ఎర్ర జెండా పోరాటాల ఫలితంగానే భూములు వచ్చాయి

విశాలాంధ్ర - తిరుపతి : ఎర్రజెండా పోరాటాల ఫలితంగానే దేశంలో అనేక చట్టాలు వచ్చాయని ఆ చట్టాల ద్వారానే పేద ప్రజలకు కార్మికుల కర్షకుల మహిళా విద్యార్థి యువజన లకు రక్షణగా ఉంటున్నాయని అలాంటి చట్టాలను నేటి ప్రభుత్వాలు నీరుగారుస్తూ చట్టాలను దుర్వినియోగం చేస్తున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి తీవ్రంగా దుయ్యబట్టారు సోమవారం ఉదయం 11 గంటలకు బీఎన్ కండ్రిగ మండలంలో కన మనంబేడు దళితవాడ ఉన్నటువంటి పేదలకు ఇంటి స్థలాలు అర్జీలు రాశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ భూములు నుండి ఎమ్మార్వో కార్యాలయంలో అర్జీదారులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాని ఉద్దేశించి సీపీఐ జిల్లా కార్యదర్శి పి.మురళి మాట్లాడుతూ కనమనంబేడు గ్రాములక్కదాకుల సర్వే నంబర్ 252.253 .254 గల ప్రభుత్వ భూమిని ప్రభుత్వం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ భూమిని భూకబ్జాదారులు ఆక్రమించి ప్రభుత్వ భూములు కంచి వేసుంటే పోలీసులు గాని రెవెన్యూ అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరించారని ప్రభుత్వ భూమిని కాపాడాలని ఆ గ్రామంలో ఉన్నటువంటి దళితులు కంచిని తొలగిస్తే 10 మంది దళితులపై అక్రమ కేసులు పెట్టడం అధికారులు భూకబ్జాదారులకు కొమ్ము కాస్తూ ఉన్నారని ఆరోపించారు తక్షణమే దళితులపై పెట్టినటువంటి కేసును వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వం ఆ భూమిని దళితులకు ఒక్కొక్కరికి 3 సెట్లు జాగాలు ఇవ్వాలని రెవిన్యూ అధికారుల డిమాండ్ చేశారు సిపిఐ సత్యవేడు నియోజకవర్గ కార్యదర్శి చిన్ని రాజు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ అనేక పోరాటాలలో ప్రధానంగా దున్నేవాని కే భూమి నినాదం తో లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర సీపీఐ కి ఉందన్నారు. ఆ పోరాటాల ఫలితంగానే ఇల్లు లేని నిరుపేద లందరికీ ఇంటి స్థలాలు పంచిన ఘన చరిత్ర సిపిఐ దని సిపిఐ పోరాట ఫలితంగానే నేడు పాలకులు పేదలకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టాలు మంజూరుకు శ్రీకారం చుడుతున్నాయని అన్నారు. ప్రభుత్వాలు పక్షపాత వైఖరి బుద్ధితో పేదలను మోసం చేస్తున్నారని అందుకోసమే సిపిఐ పార్టీగా ప్రభుత్వ పోరంబోకు భూముల్లో ఎర్రజెండాలు పాతి ఇల్లు లేని నిరుపేద లందరికీ ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టబోతున్నదని అందుకోసం అర్హులైన పేదలను గుర్తించడానికి ఇళ్ల స్థలాల దరఖాస్తులను పేదవారి దగ్గరనుంచి స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు ఫిబ్రవరి 10వ తేదీన ఇళ్ల స్థలాల కోసం జరిగే పోరాటంలో ఇండ్లు లేని నిరుపేదలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కత్తి రవి మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య గ్రామ సర్పంచి షణ్ముగం %జ%రమణయ్యముని చంద్ర ధనంజయులు దేవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీలను గడువులోగా

సంతృప్తి స్థాయిలో పరిష్కరించాలి

- రీ ఓపెన్ కి తావు లేకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి : జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

విశాలాంధ్ర - తిరుపతి :ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీలను నిర్ణీత గడువులోగా రీ ఓపెన్ కి తావు లేకుండా నాణ్యతతో పరిష్కారం చూపాలి సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక పై జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్, జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. లో వచ్చిన అర్జీలను నాణ్యతతో గడువులోగా పరిష్కారం చూపాలని, ఎలాంటి అలసత్వం ఉండరాదని అని అన్నారు. పరిష్కారం చూపలేని అర్జీదారునికి స్పష్టంగా ఎండార్స్మెంట్ చేసి తెలపాలని ఆదేశించారు. రీ ఓపెన్ కి తావు లేకుండా పరిష్కారం చూపాలని అన్నారు. ప్రతి సోమవారం అన్ని మండలాలు, డివిజన్ పరిధిలో ను తప్పని సరిగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించాలని, ఈ కార్యక్రమం నిర్వహించు ప్రదేశం, సమయం అర్జిదారులకు తెలిసేలా సమాచారం ఇవ్వాలి అని అన్నారు. అర్జిదారులు వారి సమస్యకు పరిష్కార దిశగా గ్రీవెన్స్ రావడం జరుగుతుందని సంబంధిత అధికారులు అర్జీ దారునితో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను సావధానంగా విని సంతృప్తి స్థాయిలో పరిష్కారం చూపాలని అన్నారు. అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ కు వెళ్లకుండా రోజువారీగా అర్జీలను ఓపెన్ చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ రోస్మాండ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పార్కుల్లో నిర్వహణ లోపిస్తే

చర్యలు తప్పవు

హెచ్చరించిన తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పార్కుల్లో నిర్వహణ.లోపం కనిపిస్తే సంబంధిత కాంట్రా క్టర్, అధికారులపై కఠినచర్యలు తీసుకుంటామని తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య హెచ్చరించారు. మంగళవారం తిరుపతి నగరంలో తుడా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బైరాగిపట్టెడ లోని బాబు జగ్జీవన్ రామ పార్కు, శ్రీనివాస్ పార్కు, కపిలతీర్థం ఎన్.జి.వో కాలనీలోని పార్కును అధికారులతో కలసి.పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ తుడా ఆధ్వర్యంలో అన్ని ప్రాంతాలలో నిర్వహిస్తున్న. పార్కులు సుబ్రంగా ఉంచాలని అన్నారు. మరమ్మత్తులకు గురైన ఆట వస్తువులు బాగు చేయాలని అన్నారు. మొక్కలు ఎండి పోకుండా నీరు పెట్టాలని అన్నారు. ఎండిపోయిన మొక్కలు తొలగించి కొత్త మొక్కలు నాటాలని, అలాగే పచ్చిక ఏర్పాటు చేయాలని అన్నారు. వాకర్స్ ప్రతి రోజు పార్కులో నడిచేందుకు వీలుగా అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. పార్కుల నిర్వహణలో లోపం కనిపిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉపాధ్యక్షులు వెంట ఈ.ఈ. రవీంద్ర, ఉద్యానవన శాఖాధికారి మాలతి, తదితరులు ఉన్నారు.

శ్రీశక్తి పీఠం లో కన్నులపండువగా శ్రీ రాజశ్యామలా దేవి నవరాత్రులు

విశాలాంధ్ర - తిరుపతి : రామచంద్రాపురం మండలంలోని రాయల చెరువు కట్ట వద్ద వెలసిన శ్రీ శక్తి పీఠంలో శుక్రవారం శ్రీ రాజశ్యామలా దేవి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజు మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాధీశ్వరి మాతాజీ శ్రీ శ్రీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ దివ్య సమక్షంలో దేవికి పంచామృత అభిషేకం ఘనంగా శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ రాజశ్యామలా దేవికి పసుపు - కుంకుమ లతో అలంకరణ మరియు హోమం జరిగినది. స్త్రీ మూర్తులకు సువాసినీ పూజ నిర్వహించారు. రథసప్తమి సందర్భముగా సూర్య భగవానునికి అభిషేకము విశిష్ట పూజ శ్రీ సూర్యభగవానుని ప్రీతిగా, సమస్తవిధ బాధ నివారణ కొరకు, దీర్ఘకాలిక వ్యాధి నివారణకు, మానసిక ప్రశాంతత, సంపూర్ణ ఆరోగ్యం కొరకు శ్రీ మార్తాండ భైరవ హోమము, అరుణ పారాయణ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో శ్రీ శక్తి పీఠం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పీఠం కార్యనిర్వాకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు ప్రసాదాలు అందజేశారు.

గుండె పోటు పట్ల అప్రమత్తంగా ఉందాం

–డాక్టర్ విజయలక్ష్మి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: గుండె పోటు వచ్చినపుడు అప్రమత్తంగా ఉండాలని శ్రీకాళహస్తి ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రి పర్యవేక్షకురాలు డాక్టర్ విజయలక్ష్మి చెప్పారు. శ్రీకాళహస్తి ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రిలో మంగళవారం గుండె పోటు లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ... ఛాతి నొప్పి, ఎడమ భుజం లాగడం... ఆకస్మిక ఆయాసం, గుండెదడ... స్పృహ కోల్పోవడం గుండె పోటు లక్షణాలు అన్నారు. గుండె పోటు వచ్చిన మొదటి గంటలో 108కి ఫోన్ చేస్తే వారు సమీపంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం లేదా ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రికి తీసుకెళ్తారన్నారు. వైద్యులు ప్రాథమిక పరీక్షలు నిర్వహించి... మొదటి గంటలోనే 45వేలు విలువ చేసే టెనెక్టెప్లెస్ ఇంజక్షన్ ఉచితంగా అందించి ప్రాణాలు కాపాడాతరని డాక్టర్ విజయలక్ష్మి చెప్పారు. అన్ని సర్వజన ఆస్పత్రుల్లో లేదా ఎన్టీఆర్ ఆరోగ్య సేవ ద్వారా గుర్తింపు పొందిన ప్రైవేటు ఆస్పత్రుల్లో ఆంజియోప్లాస్టీ, బైపాస్ సర్జరీ చికిత్సలు అందుబాటులో ఉంటాయని కూడా ఆమె తెలియచేశారు. గుండె పోటు వచ్చినపుడు మొదటి గంట చాలా కీలకమని... ప్రాణాలు కాపాడుకోవడానికి గుండె పోటు బాధితులు ఈ వైద్య సేవలు వినియోగించు కోవాలని డాక్టర్ విజయలక్ష్మి విజ్ఞప్తి చేశారు. ఈ సదస్సులో పలువురు పాల్గొన్నారు.

రక్తదానం సామాజిక బాధ్యత

గూడూరు ఆర్డీవో కిషోర్

విశాలాంధ్ర - గూడూరు : రక్తదానం చేయడం వల్ల ప్రమాదాల్లో గాయపడిన వారి కీ రక్తదాన శిబిరాల ద్వారా సేకరించిన రక్తం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చు అని గూడూరు ఆర్డీవో కిషోర్ పేర్కొన్నారు. . గూడూరు మండల పరిధిలోని పోటు పాలెం వద్ద ఉన్న ఆర్డీవో కార్యాలయం నందు రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్డీవో కిషోర్ రక్తదాతలను అభినందించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక రోడ్డు ప్రమాదాలు ప్రసవ సమయంలో రక్తం లేక ఎంతోమంది చనిపోతున్నారు అని రక్తదానం చేయడం వల్ల ఎంతో మంది ప్రాణాలు నిలపవచ్చని తెలిపారు . యువత సామాజిక సేవలు పై దృష్టి సారించాలన్నారు . ఈ కార్యక్రమంలో ఎం.వి. ఐ లు సునీల్ , ప్రభాకర్ రావు, శాంతి , తదితరులు పాల్గొన్నారు.

హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి :ఏఐటీయూసీ

విశాలాంధ్ర - తిరుపతి : హమాలీ కార్మికులు ప్రజలకు నిత్యవసర సరుకులు అందించడంలో ముందుంటారు అలాంటి హమాలీ కార్మికులను ఏ ప్రభుత్వం వచ్చినా ఎలాంటి సౌకర్యాలు అందించలేదు భారతదేశంలో రైతాంగం తరువాత హమాలిరంగం పెద్దది కానీ స్వతంత్రం వచ్చిన తర్వాత హమాలీల గురించి మాట్లాడే ప్రభుత్వాలు రాలేదు హమాలీ కార్మికులే లేకపోతే రవాణా వ్యవస్థ అర్ధాంతరంగా ఆగిపోతుంది .. హమాలి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రవి డిమాండ్.. వారు మాట్లాడుతూ రైతులు పండించే పంటను కానివ్వండి బిల్డింగ్ రంగానికి సంబంధించి సిమెంటు, కమ్మి, ఎంత పెద్ద వారికైనా చిన్న వారికైనా వారు కొనే వస్తువులను మోసేది హమాలీ కార్మికులు కాబట్టి అమాలి కార్మికులను సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. లేబర్ ఆఫీసర్ ఓంకార్ తో చర్చించడం జరిగింది ప్రతి హమాలీ కార్మికుడు ఈ శర్మ కార్డ్ లో అందరూ తీసుకోండి ప్రభుత్వానికి నేను రెఫర్ చేస్తానని చెప్పి హామీ ఇవ్వడం జరిగింది..ఈ కార్యక్రమంలో ఏ. బాబు ,సెందిల్ మునికృష్ణ, టి.సుబ్రమణ్యం ,భాష ,గణేష్, శివ వెంకటేష్ ,రామకృష్ణ, మోహన్ ,సాంబయ్య ,చిన్న కుమార్, మాణిక్యం ,తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం తనిఖీ

విశాలాంధ్ర - గంగవరం : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మారేడుపల్లిలో జరుగుతున్న ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్ నేషనల్ హెల్త్ మిషన్ సెంట్రల్ టీం డాక్టర్ పర్వీన్ సుల్తాన్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా 104 బండిలో గల ఈసీజీ మిషన్ పనితీరు పరీక్ష చేశారు. హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్కు సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు అలాగే ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలను గురించి అడిగి తెలుసుకొన్నారు. అలాగే సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. వీరి వెంట జిల్లా వ్యాధి నిర్వాహక టీకాలు అధికారి హనుమంతరావు మరియు డాక్టర్ జానకి రావు మరియు డాక్టర్ శిరీష డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ ప్రసాద్ మండల వైద్యాధికారి డాక్టర్ జె శ్రీనివాసులు ఆయన వెంట ఆయన సిబ్బంది పాల్గొన్నారు.

క్యాన్సర్ పై అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా అధికారి శ్రీ నివాసులు రెడ్డి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య కేంద్రంలో మంగళవారం డాక్టర్ దివాకర్ ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ వ్యాధి దినోత్సవ సందర్భ ంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కుష్టు మరియు క్షయ జిల్లా అధికారి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ క్యాన్సర్ గురించి అవగాహన పెంపొందించడానికి, దాని నివారణ, గుర్తింపును, చికిత్సను ప్రోత్సహించేందుకు ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ దినోత్సవంగా గుర్తిస్తారు. ఈ రోజును యూనియన్ ఫర్ ఇంటర్నేషనల్ క్యాన్సర్ కంట్రోల్ చే స్థాపించబడింది, 2008లో ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ డిక్లరేషన్ లక్ష్యాలకు మద్దతుగా ఉందన్నారు.2020 నాటికి క్యాన్సర్ వల్ల అనారోగ్యం, మరణం గణనీయంగా తగ్గించటమే దిని లక్ష్యం మన్నారు.ప్రపంచ క్యాన్సర్ డే లక్ష్యం ప్రజల్లో అవగాహన పెంచడం తద్వారా క్యాన్సర్ కళంకం తగ్గించడం. క్యాన్సర్ తో బాధపడుతున్నవారికి మద్దతు ఇవ్వడానికి ప్రపంచ క్యాన్సర్ దినోత్సవంలో అనేక కార్యక్రమాలు అమలులో ఉన్నాయన్నారు.భౌతికంగా లేదా వాస్తవంగా క్యాన్సర్ చికిత్సకు గురయ్యే వారికి మానసిక ఆత్మస్థైర్యం కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విద్యాసాగర్, ఆరోగ్య అధికారి డిఎన్ వెంకటేశ్వర్లు, ఫిజియో థెరపీఅధికారివెంకట్రమణ. మరియు, స్వచ్ఛంద సేవ సంస్థ సేవ్ బాలాజీ. పాల్గొన్నారు.

ఆరోగ్యకరజీవన శైలి ద్వారా క్యాన్సర్ నివారణ

- అవగాహన కార్యక్రమంలో పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ గుణశేఖర్

విశాలాంధ్ర-సత్యవేడు: ఆరోగ్యకరజీవన శైలి ద్వారా క్యాన్సర్ను నివారించుకోవచ్చునని తిరుపతి జిల్లా సత్యవేడు మండలం దాసుకుప్పం పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ గుణశేఖర్ చెప్పారు.మంగళవారం ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం పురస్కరించుకొని అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ గుణశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్యాన్సర్ వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు.క్యాన్సర్ను ప్రాథమిక స్థాయిలో గుర్తించడానికి ప్రభుత్వం ఇంటింటి సందర్శన ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలకు శ్రీకారం చుట్టినట్టు ఆయన గుర్తు చేశారు.ఇందులో భాగంగానే ప్రస్తుతం వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి క్యాన్సర్ వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తిస్తున్నట్టు ఆయన చెప్పారు.అయితే ప్రతి ఒక్కరూ ఆరోగ్యకర ఆహార అలవాట్లు అలవర్చుకుంటే క్యాన్సర్ బారిన పడకుండా ఉండొచ్చున న్నారు.దీంతో పాటు సరైన వ్యాయామం కూడా అవసరమన్నారు.పైగా మద్యం సేవించడం, హాన్స్ వంటి రసాయన కారకాలు ఉన్న పదార్థాలను నమలడం నోటి క్యాన్సర్కు దారి చేసే అవకాశాలు ఉందన్నారు.తదనంతరం క్యాన్సర్ లక్షణాలు, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై వైద్యులు,వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ నాగజ్యోతి,ల్యాబ్ టెక్నీషియన్ మురళి,స్టాఫ్ నర్స్ పార్వతి, వనిత,ఏఎన్ఎంలు సుమలత, యమున, సరస్వతి,స్వాతి, ఇంద్రాణి, లతాదేవి ,లావణ్య తదితరులు పాల్గొన్నారు.

టిడిపి తోనే బీసీల అభివృద్ధి

విశాలాంధ్ర - గూడూరు : రాష్ట్రంలో బీసీలకు పెద్దపీట వేసిన రాజకీయ పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్ తెలిపారు గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాయి బ్రాహ్మణ ఆత్మీయ సమావేశం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం పాల్గొన్నారు . సదాశివం ను స్థానిక టిడిపి నాయకులు , నాయి బ్రాహ్మణ సంఘాల నాయకులు, బీసీ సంఘాల నాయకులు ఘనంగా సత్కరించారు .ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్ మాట్లాడుతూ సదాశివం బీసీలకు అండగా నిలుస్తూ వారి అభ్యున్నతికి సహకరించే వ్యక్తి అని కొనియాడారు . రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినాయకత్వం తనపై నమ్మకంతో నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించడం జరిగిందని వారి నమ్మకాన్ని నిలబెడుతూ నాయి బ్రాహ్మణుల అభివృద్ధికి సహకరిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు శ్రీనివాసులు మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు రాజు జిల్లా అధికార ప్రతినిధి చెంచురామయ్య, టిడిపి నాయకులు రహీం ,ఇజ్రాయిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు .

నేడు ఎన్డిఆర్ఎఫ్ మాక్ డ్రిల్ నిర్వహణ

- జిల్లా రెవెన్యూ అధికారి

విశాలాంధ్ర -చిత్తూరు : జాతీయ విపత్తు ప్రతి స్పందన దళం (ఎన్ డి ఆర్ ఎఫ్- నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) వారి ఆధ్వర్యంలో బుధవారం యాదమరి మండలం ఐటీసీఎల్ లో జరిగే మాక్ డ్రిల్ లో సంబంధిత అధికారులు అందరూ పాల్గొనాలని జిల్లా రెవిన్యూ అధికారి కె .మోహన్ కుమార్ పేర్కొన్నారు..మంగళవారం జిల్లా సచివాలయం లోని డిఆర్ఓ ఛాంబర్ వద్ద గల సమావేశపు మందిరంలో బుధవారంఎన్డీఆర్ఎఫ్ వారి చే నిర్వహించ నున్న మాక్ డ్రిల్ కు సంబంధించి సంబంధిత శాఖల అధికారులతో డిఆర్ఓ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ విపత్తు పరిస్థితుల్లో ఎన్డీఆర్ఎఫ్ వారు పాత్ర కీలకమనన్నారు. అనుకోకుండా వచ్చే విపత్తుల నుండి ఎలా బయటపడాలి అనే విషయాలను మాక్ డ్రిల్ లో ప్రదర్శించడం జరుగు తుందని తెలిపారు. అనుకోని విపత్కర పరిస్థితులను సమర్థ వంతంగా ఎదుర్కోవడానికి అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయడంలో భాగంగా ముందుగా దాని మీద అవగాహన అవసరమన్నారు. ఇందులో భాగంగానే మాక్ డ్రిల్ కు సంబంధిత అధికారులు అందరూ హాజరుకావాలని సూచించారు.ఈ సమావేశంలో డిజాస్టర్ మేనేజ్మెంట్ డిప్యూటీ కలెక్టర్ అనుపమ, ఎన్ డి ఆర్ ఎఫ్ ఇన్స్పెక్టర్ అనితా సదన్, జిల్లా వ్యవసాయ, పశుసంవర్ధక శాఖల అధికారులు మురళీ కృష్ణ, డాక్టర్ ప్రభాకర్, ఏ ఆర్ డి ఎస్ పి మహబూబ్ బాషా, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అబాకస్‌లో జిల్లాస్థాయిలో ఆర్కే అబాకస్ చిన్నారులకు అవార్డులు

విశాలాంధ్ర - తిరుపతి : అబాకస్ ఓవరాల్ ఫెర్ఫామెన్స్‌లో జిల్లా స్థాయిలో ఆర్‌కె అబాకస్ చిన్నారులు అవార్డులు కైవసం చేసుకు న్నారు. ఆర్. కె.అబాకస్ విద్యార్థిని రాసమల్లి డోలాషితకు డిస్టిక్ లెవెల్‌లో ప్రథమ బహుమతి సాధించినదని, అలాగే తెజేశ్వర, దిక్షిత్, లతికలు ద్వితీయ బహుమతి సాధించారని ఆర్కే సంస్థ ఛైర్మన్ డాక్టర్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆ చిన్నారిని అభినందిస్తూ మరెన్నో అవార్డులు కూడా సొంతం చేసుకోవాలని రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆర్. కె.విమల మాట్లాడుతూ విశ్వం ఎడ్యుకేషన్ సంస్థ వారు నిర్వహించిన అబాకస్ ఓరల్ పర్ఫామెన్స్ నందు మా చిన్నారికి ప్రథమ బహుమతి రావడం చాలా సంతోషంగా ఉన్నదని హర్షం వ్యక్తం చేశారు. చిన్నారి తల్లిదండ్రులు రాసమల్లి పృథ్వీ, ఉమామ హేశ్వరి మాట్లాడుతూ ఈ పోటీల నందు వేల మందిలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారని, ఇందులో కూడా ప్రథమ బహుమతి మా కుమార్తెకు రావడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా బీసీ జనరల్ సెక్రటరీ అనగాని రెడ్డప్ప, వెల్లాలా నరసింహశాస్త్రి, ప్రథమ భాష విభాగం, మధు, వీక్ష విద్యాసంస్థ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక తీరు ...అధికారంలోకి వచ్చాక ఒక తీరు..

ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మాధవ్‌ను రిమాండ్ నుండి విడుదల చేయాలి!

ఏఐఎస్ఎఫ్ నాయకులను అక్రమ అరెస్టులు చేసిన ఎస్పీని సస్పెండ్ చేయాలి: ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు మున్నా డిమాండ్

విశాలాంధ్ర - పుంగనూరు: సదుం మండలంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు మున్నా, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు ప్రేమ్ చంద్ , మన్సూర్ మాట్లాడుతూలి అన్నమయ్య జిల్లాలో యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని, మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ ఆపాలని ముఖ్యమంత్రి బహిరంగ సభలో న్యాయమైన డిమాండ్లతో నిరసన తెలిపిన ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మాధవ్ ను అక్రమంగా అరెస్టు చేసి రిమాండ్ చేయడం తగదని ముఖ్యమంత్రి చంద్రబాబు ని హెచ్చరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక తీరు అధికారంలోకి వచ్చాక ఒక తీరు వ్యవహరించడం సరికాదని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏఎస్ఎఫ్ నాయకులను అడిగి వినతి పత్రాలు ఇప్పించుకున్నారని మీరు మీ కుమారుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు మన ప్రభుత్వం వస్తుంది మీరు నేరుగా సమస్యలు మా దృష్టికి తీసుకురావచ్చు అని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాతో మాట్లాడిన మాటలు మర్చిపోయారని ప్రశ్నించారు. అధికారం చేపడితేనే అహంకారం అన్ని కూడా నెత్తికెక్కి కూర్చున్నట్లు ఉన్నాయి. ఈరోజు విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ నాయకులు నిరసన తెలిపితే వాళ్ల విధానాలు ఇట్టే ఉంటాయని అంటున్నారు మా విధానాలు ఇట్టే ఉన్నప్పుడు గత ఐదు సంవత్సరాలు మాతో కలిసి ఎందుకు పనిచేశారు. వాళ్లకు పని పాట లేదు అని మైక్ లో మాట్లాడుతున్న 2029 ఎన్నికలలో విద్యార్థి సంఘ లు విద్యార్థులు యువత తలుచుకుంటే మీకు అధికారంలోకి రాకుండా పుట్టగతులు ఉండకుండా చేసే శక్తి సామర్థ్యం విద్యార్థి సంఘం నాయకులకు ఉన్నదని గుర్తుంచుకోండి. గతాన్ని మరిచిపోయే రాజకీయ నాయకులు ఎవరు కూడా పైకి వచ్చినటువంటి చరిత్ర లేదు. మీరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యార్థి సంఘ నాయకులకు మీరు ఇచ్చిన గౌరవం మర్యాదలు అధికారంలోకి వచ్చిన తర్వాత ఎక్కడికి పోయినాయి. ఏఐఎస్ఎఫ్ నాయకులకు పని పాటు లేక కార్యక్రమాన్ని తప్పుదారిన పట్టించడానికి నిరసన తెలుపుతున్నామని ముఖ్యమంత్రి గారు మాట్లాడుతున్నారు తక్షణమే బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోకపోతే మీరు రాష్ట్రంలో ఏ జిల్లాలో ఏ గ్రామంలో తిరిగిన కూడా ఏఐఎస్ఎఫ్ నాయకులు అడ్డుకోవడానికి సిద్ధంగా ఉంటారు. లాటీలు తూటాలు ఉద్యమాలను ఆపలేవు ఒక్క విద్యార్థి నాయకుడిని అరెస్టు చేస్తే వందలాది మంది విద్యార్థులు విజయవాడలోని మీ కార్యాలయాన్ని ముట్టాండించడానికి సిద్ధంగా ఉంటామని హెచ్చరిస్తున్నాము. చంద్రబాబు నాయుడు గారు ఇప్పటికైనా విద్యార్థి సంఘం నాయకులు సమస్యలను మీ దృష్టికి తీసుకొని వస్తే పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేయండి అంతేకానీ నోటికి వచ్చినట్టు మాట్లాడితే విద్యార్థి సంఘాలుగా చూస్తూ ఊరుకోమని రిమాండ్ విధించిన ఏఐఎస్ఎఫ్ నాయకులని తక్షణమే విడుదల చేయకపోతే విజయవాడలో ఉన్న మీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ సదుం మండలం అధ్యక్ష కార్యదర్శులు డోనా,శివ, ఫౌజియ, స్వాతి, లేడీస్ కన్వీనర్ సమీరా భాను, నాయకులు అల్ఫియా, మధుమతి, సాదిక్, శివతేజ, తదితర నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

తిరుచ్చిపై శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి అభయం

విశాలాంధ్ర - చంద్రగిరి: సూర్యజయంతిని పురస్కరించుకొని శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో రథసప్తమి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం స్వామివారిని సుప్రభాతంలో మేల్కొలిపి, తోమాల, కొలువు, పంచాంగ శ్రవణం, అర్చన నిర్వహించారు. అనంతరం ఉదయం 6.30 నుండి 7.30 గంటల వరకు బంగారు తిరుచ్చిపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపీనాథ్, సూపరింటెండెంట్ రమేష్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ముని కుమార్, ఇతర అధికారులు భక్తులు పాల్గొన్నారు.

శ్రీ నాగాలమ్మ ఆలయంలో ఘనంగా రథసప్తమి వేడుకలు

విశాలాంధ్ర - చంద్రగిరి: రథసప్తమిని పురస్కరించుకుని మంగళవారం చంద్రగిరి నాగాలమ్మ అమ్మవారి ఆలయంలో ఘనంగా రథసప్తమి వేడుకలు నిర్వహించారు. మూలవిరాట్ విగ్రహాలు, శివలింగమునకు అభిషేకములు నిర్వహించడం జరిగింది. ఉభయదాతలుగా చంద్రగిరి, కొత్తపేట, జమండ్ల వీధికి చెందిన మట్టిరెడ్డి వెంకట రెడ్డి దంపతులు పాల్గొని అమ్మవారికి పంచలోహములతో తయారు చేయించి సమర్పించిన అమ్మవారి మూల విరాట్ జోడు నాగులు విగ్రహములకు తొడుగులు మరియు శివలింగమునకు నాగపడగ మరియు దారాపాత్ర అలంకరించి ఆలయ అర్చకులు ఇటుకుల శివరామ శర్మ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఉభయ దాతలకు ఆలయ మర్యాదలతో ఆలయ అధ్యక్షులు సక్కూరు ముని గంగిరెడ్డి మరియు ఆలయ సంఘ సభ్యులు ఒంటి శివ శంకర్ రెడ్డి, రాజులుగారి మనోహర్ రెడ్డి, అయ్యపనేని రాజ శేఖర్ రెడ్డి, కొత్తపాటి కోటీశ్వర్ రెడ్డి, నరేంద్ర సత్కరించారు. సాయంత్రం 6:30 గంటలకు గురు స్వామి గారి ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఆలయ కమిటీ తీర్థప్రసాదాలు అందించారు. విశేష సంఖ్యలో పాల్గొని భక్తులు అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

చెల్వరాయ స్వామి బ్రహ్మోత్సవ క్యాలెండర్ విడుదల

విశాలాంధ్ర - పలమనేరు: మండలం లోని, కొలమాసనపల్లి గ్రామంలో వెలసిన శ్రీ చెల్వరాయ స్వామి వారి బ్రహ్మోత్సవ కాలెండర్ ను ఆలయ కమిటీ, గ్రామస్థుల ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఏప్రిల్ 5 వ తేదీ నుంచి 11 వ తేదీ వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు ప్రజలందరూ కొలమాసనపల్లి పంచాయితీ ప్రజలు అందరూ కుటుంబ సమేతంగా విచ్చేయాలని కోరారు. ఎండోమెంట్ అధికారులు ఆలయ అభివృద్ధికి సహకరించాలని డిమాండ్ చేశారు. ఎప్పటి లాగే ఈ సంవత్సరం కూడా బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తామని ఆలయ ధర్మకర్తలు, కమిటీ మెంబర్లు తెలిపారు.

ఆటో బోల్తా – మహిళా కూలీకి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - చంద్రగిరి: భవన నిర్మాణ కూలీలని ఎక్కించుకొని చంద్రగిరికి వస్తున్న ఎపి 39 యుఆర్ 6024 నెంబర్ గల ఆటో నారావారిపల్లి మలుపు వద్ద బోల్తా పడగా రాయలపురం పంచాయతీ వెంకటంపేటకు చెందిన సంది పుట్టి మంగమ్మ - 36 సంలు కి తీవ్ర రక్త గాయాలయ్యాయి. రక్త గాయాలైన మంగమ్మను తాపీ మేస్త్రి రవి 108 వాహనంలో చికిత్స నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రిలో చేర్పించారు. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. వెంకటం పేటకు చెందిన మంగమ్మ భర్త కాటయ్య చనిపోవడంతో భవన నిర్మాణ కార్మికురాలుగా పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నది. సోమవారం మఠంపల్లికి చెందిన తాపీ మేస్త్రి రవి మంగమ్మను కూలీ పనులకు తీసుకుని వెళ్లాడు. పనులు ముగించుకుని సాయంత్రం తిరిగి చంద్రగిరి కి వస్తున్న క్రమంలో నారావారిపల్లి మలుపు వద్ద వీధీ కుక్క ఆటోకు అడ్డంగా రావడంతో దానిని తప్పించబోయి ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో మంగమ్మ తలకు తీవ్ర రక్తగాయాలు కాగా ఆటోలో ప్రయాణిస్తున్న మరో యిద్దరి కి స్వల్ప గాయాలయ్యాయి. గాయాలైన మంగమ్మను తాపీ మేస్త్రి రవి 108 వాహనంలో చికిత్స నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రిలో చేర్పించాడు. ఆమె ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మంగమ్మ కుమార్తె సందిపుట్టి కమల్ని పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

తిరుచ్చి వాహనంపై ఊరేగిన శ్రీ వేణుగోపాలస్వామి

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరంలోవెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో రథసప్తమి సందర్భంగా మంగళవారం ఉదయం ఆలయంలో స్వామి వారిని సుప్రభాత శ్రవతో మేల్కొల్పి అనంతరం ఉత్సవమూర్తుల ను సర్వాంగ సుందరముగా అలంకరించి మంత్రోత్సవ నడుమ ఊరేగితు భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా కర్పూర హారతులికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి సురేష్ కుమార్, ప్రధాన అర్చకులు టీటీడీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సేవ చేయడంతోనే సంతృప్తి

– మయూరి శ్యామ్ యాదవ్

విశాలాంధ్ర - గూడూరు : పేదలకు సేవ చేయడంతోనే సంతృప్తి అని శ్రీకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు మయూరి శ్యామ్ యాదవ్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని గమల్ల పాలెం లో ఉన్న ఓ మై ఫ్రెండ్స్ అసోసియేషన్ వసతి గృహం లో నిరాశ్రయులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవాదృకృధాన్ని అలవరచుకోవాలన్నారు. ప్రతి నెల క్రమం తప్పకుండా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

పర్యావరణ పరిరక్షణ నేషనల్ గ్రీన్ కోర్ సైన్స్ జాతీయ స్థాయిలో గుర్తింపు

విశాలాంధ్ర - పుత్తూరు : నారాయణ వనం మండలం బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల చొరవతో విద్యార్థులు చదువు తో పాటు పర్యావరణ పరిరక్షణలో పాలు పంచుకోవడం తో నారాయణవనం బాలికోన్నత పాఠశాల 2024-2025 సంవత్సరానికి మరలా 3 వ సారి హరిత పాటశాలగా ఎంపికయ్యి, జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. వ్యర్థాల.నిర్వహణ,ఇంకుడు గుంత ద్వారా వర్షపు నీటి నిల్వ,ప్రతి పుట్టిన రోజుకు విద్యార్థులు మొక్కలు నాటడం ద్వారా పచ్చదనాన్ని పెంచడం, వాడిన నీటిని మొక్కలకు పంపడం, విద్యుత్ ఆదా వంటి అంశాలను పరిగణ లోనికి తీసుకొని హరిత పాఠశాల అవార్డ్ ఇవ్వడం జరిగినది.నేషనల్ గ్రీన్ కోరే, సైన్స్ అండ్ ఎన్విరాన్మెంట్ ఆధ్వర్యం లో జరిగిన గ్రీన్ స్కూల్ ప్రోగ్రామ్ లో ఉత్తమ హరిత పాటశాల అవార్డ్ ను సి ఎస్ ఈ డైరెక్టర్ జనరల్ సునీత నరేన్ చేతుల మీదుగా పాటశాల తరపున జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు ఎన్జిసి కె.వి శ్యామలత (బాలికొన్నత పాఠశాల నారాయణవనం.తిరుపతి.జిల్లా)అందుకున్నారు.ఈ సందర్భముగా ఏపీ ఎన్జిసి డైరెక్టర్ పి.స్రవంతి డీఈఓ కె వి ఎన్ కుమార్ డివైఇఓ పి.ప్రభాకర్ రాజు ,ఏపీ రాష్ట్ర కోఆర్డినేటర్ పి.నీలకంఠ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయిని.ఎం.శశికళ ,ఉపాధ్యాయ, ఉపాధ్యాయులు అభినందించారు.

ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చొరవతో దీర్ఘకాలిక సమస్య పరిష్కారం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి చొరవతో మంగళవారం దీర్ఘకాలిక సమస్య పరిష్కారమైంది. ఈ సమస్య పరిష్కారం కోసం వీధి వ్యాపారులకు అండగా ఏఐటీయూసీ నిలబడింది. ఇందుకు సంబంధించి వివరాలు పరిశీలిస్తే... శ్రీకాళహస్తి పట్టణంలోని కూరగాయల మార్కెట్ వద్ద కొంతమంది వీధి వ్యాపారులు తమ వ్యాపారాలు చేసుకునే వారు. వీధి వ్యాపారులను ఇక్కడ నుంచి తరలించాలని ఓ వ్యక్తి న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. అతనికి అనుకూలంగా న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. న్యాయస్థానం ఆదేశాల మేరకు వీధి వ్యాపారులను అక్కడ నుంచి తొలగించాలని పురపాలక సంఘం వారు చాలా పర్యాయాలు ప్రయత్నించారు. అయితే వీధి వ్యాపారులకు అండగా ఏఐటీయూసీ నేతలు నిలబడ్డారు. ప్రత్యామ్నాయ స్థలం చూపకుండా వీధి వ్యాపారులను తొలగించకూడదని అడ్డుకుంటూ వచ్చారు. ఇటీవల మళ్లీ పురపాలక అధికారులు అక్కడకు వచ్చి వీధి వ్యాపారులను తొల గించడానికి ప్రయత్నించడంతో ఏఐటీయూసీ నేతలు అడ్డుకున్నారు. అంతేగాకుండా ఈ సమస్యను శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వీధి వ్యాపారులకు ప్రత్యామ్నాయ స్థలం చూపి న్యాయం చేయాలని కోరుకున్నారు. ఏఐటీయూసీ నేతల విజ్ఞప్తికి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. వీధి వ్యాపారులకు ప్రత్యామ్నాయ స్థలం చూపాలని పురపాలక సంఘం అధికారులను ఆదేశించారు. అదేవి ధంగా ఈ సమస్యను పరిష్కరించాలని టీడీపీ నేతలు విజయకుమార్, రంగినేని చెంచయ్యనాయుడును ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు పురపాలక సంఘం కమిషనరు బీవీ గిరికుమార్, టీడీపీ నేతలు విజయకుమార్, రంగినేని చెంచయ్యనా యుడు ఏఐటీయూసీ నేతలతో చర్చించారు. అనంతరం శ్రీకాళహస్తి ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రి ఎదురుగా ఉన్న సమీకృత వసతి గృహం ప్రహరీ వద్ద రోడ్డు వద్ద వీధి వ్యాపారులు తమ వ్యాపారాలు చేసుకో వడానికి స్థలం కేటాయించారు. ఇందుకు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి ఏఐటీయూసీ నేతలు, వీధి వ్యాపారులు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు జనమాల గురవయ్య, గోపి, వై.యస్. మణి, వీధి వ్యాపారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ శివకుమార్, జనార్ధన్, మురళి, కన్నయ్య, రమేష్, లతీఫ్, రజని తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ,ఎస్టీలకు రుణ సౌకర్యం కల్పించాలి

చిత్తూరులో కేంద్ర మాజీ మంత్రి చింత మోహన్ ఆధ్వర్యంలో నిరసన

విశాలాంధ్ర-చిత్తూరు: ఎస్సీ,ఎస్టీల ఆర్థిక అభివృద్ధి కోసం బ్యాంకులు రుణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ ఆధ్వర్యంలో చిత్తూరులో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్ర మాజీ మంత్రి మాట్లాడుతూ నేడు ఎస్టిఎస్టీలకు బ్యాంకులు రుణాలు ఇవ్వడంలో ముందుకు రావడంలేదని ఆరోపించారు. గతంలో ఎస్సీ ఎస్టీల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రిజర్వేషన్ సదుపాయాలు కల్పించడం జరిగింద న్నారు. అయితే నేటి కేంద్రం ప్రభుత్వం ఎస్సీ ఎస్టీల సంక్షేమాన్ని విస్మరించిందని ఆరోపించారు. ముఖ్యంగా బ్యాంకులు రుణాలు ఇవ్వడంలో ఎస్సీ ఎస్టీల తో పాటు ఓబీసీలకు అనేక ఆంక్షలు విధిస్తున్నాయన్నారు. నేడు ఎస్సీ ఎస్టీలు ఓబీసీల పరిస్థితి చాలా అద్వానంగా ఉందన్నారు. దేశవ్యాప్తంగా బ్యాంకులు బడా వ్యాపారస్తులకు రుణాల ఇస్తున్నాయి గాని పేదలకు ఇస్తున్న దాఖలు లేవన్నారు. ఒక బడా వ్యాపారి కోట్లాది రూపాయలు బ్యాంకుల అప్పులను ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయినా కేంద్ర ప్రభుత్వం అటువంటి వారి గురించి పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. వెంటనే ఎస్సీ ఎస్టీ ఓబీసీలకు బ్యాంకులో రుణాల అందించి వారికి అండగా నిలవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం చిత్తూరు జిల్లా వాసైనా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన సొంత జిల్లాకు చేసిందంటూ ఏమి లేదన్నారు. ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన తిరుపతి నగరంలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలు మంచిది కాదన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరం గ్రామంలోని గ్రామ దేవత అయిన శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాలైన పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఈవారం ప్రత్యేకత అమ్మవారిని ప్రత్యేక పుష్పాలతో పాటు 50 రూపాయల నగదు, వంద రూపాయలు 500 రూపా యలు తో అలంకరించడం భక్తులను ప్రత్యేకంగా ఆకర్షించాయి. అనంతరం వివిధ గ్రామాల నుండి అమ్మవారిని భక్తులు దర్శించుకుని మొక్కుబళ్ళు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కే ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలి, కార్యదర్శి చంద్రశేఖర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా రథసప్తమి ఉత్సవం

- సూర్యనారాయుడికి అభిషేకాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రథసప్తమి సందర్భంగా మంగళవారం శ్రీకాళహస్తిలో విశేష కార్యక్రమాలు జరిగాయి. సన్నిధివీధిలోని సూర్యనారా యణ స్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు జరిగాయి. అర్చకులు కలశాన్ని ప్రతిష్ట చేసి పూజలు నిర్వహించారు. వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలతో సుగంధ ద్రవ్యాలతో స్వామికి అభిషేకాలు జరిగాయి. ఆ తర్వాత అలంకారం చేసి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. దివ్య శక్తులను కోల్పోయిన సూర్యుడు దక్షిణ కైలాసమైన శ్రీకాళహస్తిలో పరమశివుడు గురించి తపస్సు చేసి తిరిగి శక్తులు సంపాదించడం జరిగింది. దీనిపై ప్రత్యేకంగా సూర్యనా రాయణ ఆలయాన్ని రాజులు నిర్మాణం చేశారు. అప్పటి నుంచి రథసప్తమి కూడా జరుగుతున్నది. అంతేగాకుండా ఆలయంలోని స్వామివారి సన్నిధికి ఎదురుగా ఉన్న సూర్యనారాయణ మూర్తికి కూడా అభిషేకాలు చేసి వెండి తొడుగులతో అలంకరించారు. స్వామి అమ్మ వార్ల ఉత్సవ మూర్తులను సూర్య ప్రభ వాహనంపై పట్టణంలో ఊరేగించారు. భక్తులు కర్పూర హారతులిచ్చి, కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. సూర్య దేవుడికి పూజలు చేస్తే ఆరోగ్యంగా ఉంటామని భక్తుల నమ్మకం. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకుడు నాగభూషణంయాదవ్,ఆలయతనిఖీదారుహరిబాబుయాదవ్కూడాపాల్గొన్నారు.

ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ప్రజలకు అందుబాటులో

ఎంజీఎం హాస్పిటల్ వైద్య సేవలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: పట్టణంలోని ఎంజీఎం హాస్పిటల్స్ నందు మంగళవారం రథ సప్తమి వేడుకలను, హాస్పిటల్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేదపండితుల ఆశీర్వచనములు మరి యు హెూమం వంటి కార్యక్రమాలతో శాస్త్రోక్తంగా నిర్వహించిన ఈ రథ సప్తమి వేడుకల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారో గ్యాలతో ఉండాలని సూర్య భగవానుని ప్రార్థించానని తెలిపారు. శ్రీకాళహస్తి ప్రజల ఆరోగ్య దృష్ట్యా ఎంజీఎం హాస్పిటల్ స్థాపించడం జరిగిందని తెలిపారు. అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందుబాటులో వుంటాయని, ఎన్టీఆర్ వైద్య సేవలు,ప్రముఖ ఇన్సూరెన్సు కంపెనీ ల ద్వారా పూర్తి ఉచితం గా 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో వుంటాయని ఈ అవకాశాన్ని శ్రీకాళహస్తి మరియు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగ పరచుకొనగలరని తెలిపారు. ఈ రథ సప్తమి వేడుకల్లో హాస్పిటల్స్ మెడికల్ సూపరింటెండెంట్ వివేక్ చైతన్య, ఎంజీఎం హెూటల్ జి ఏం హుస్సేన్ రెడ్డి, హాస్పిటల్ పర్యవేక్షణ దారులు మధు, డాక్టర్లు , సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పశువుల మేత స్థలం ఆక్రమణపై

ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తాం

: నగరం వినూత

విశాలాంధ్ర- -ఏర్పేడు : ఏర్పేడు కోబాకు రెవిన్యూ గ్రామ లెక్క దాఖలాలోని సర్వే నం బర్ 174 లో 123 ఎకరాల పశువుల మేత స్థల ఆక్రమణ విషయమై వెంటనే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్తామని శ్రీకాళహస్తి జన సేన నియోజకవర్గం ఇంచార్జ్ నగరం వినూత చెప్పారు. మంగళవారం ఆమె పశువులు మేత స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోబాక రెవిన్యూ లో సర్వేనెంబర్ 174 లో సుమారు 123 ఎకరాల స్థలం రెవెన్యూ రికార్డులో పశువుల మేతగా నమోద యిందని చెప్పారు. ఆ స్థలం కేవలం దళితులకు , ఇతర కులాల్లో పశువులు మేపు కునే వారి కోసం కేటాయించడం అయిందని తెలిపారు. ఆ స్థలాన్ని వైసిపి హాయంలో కబ్జాలు చేసి లక్షల రూపాయలకి అమ్ముతున్నారని నా దృష్టికి మా కార్యకర్తలు తీసుకొ చ్చారని అన్నారు. సదరు పశువుల మేత స్థలంపై హైకోర్టులో స్టేటస్కో ఉత్తర్వులు కూడా ఉన్నాయని చెప్పారు. అయినప్పటికీ కొంతమంది కబ్జాదారులు యదేచుగా గోపరం బోకు స్థలాన్ని ఆక్రమించి లక్షల రూపాయలకు విక్రయిస్తున్నారని ఆరోపించారు. గోపు రం బోకు స్థల నమ్మిన వారిపై కఠిన చర్యల కోసం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని కలిసి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

వేణుగోపాల స్వామి ఆలయం వద్ద భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర - కార్వేటి నగరం : కార్వేటి నగరంలోని ఆలయం ప్రాంగణంలో రథసప్తమి సందర్భంగా శ్రీ రంగరాజపురం మండలం పిల్లి గుండ్లపల్లి గ్రామ వాస్తవ్యులు పంగులూరు గుణశేఖర్ నాయుడు మాజీ వాటర్ షెడ్ చైర్మన్ వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా కొనసాకర్ నాయుడు మాట్లాడుతూ ప్రతి ఏడాది జరిగే రథసప్తమి నాడు ఇదేవిధంగా అన్నదానం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విశేషంగా భక్తులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్క కుటుంబం జియో టాగింగ్ చేసుకోవడం తప్పనిసరి: ఎంపీడీవో

విశాలాంధ్ర - పెద్దపంజాణి : సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటి ంచి హౌస్ హెూల్డ్ జియో టాగింగ్ పూర్తి చేయాలని ఎంపీడీవో బాలాజీ, పంచాయతీ విస్తరణ అధికారి శారదా దేవి సచివాలయ సిబ్బందికి తెలిపారు. రాయలపేటలో జరుగుతున్న సర్వే కార్యక్రమాలను వారు పరిశీలించారు. సచివాలయ సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాయలపేట సచివాలని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ ఉద్యోగస్తులు అన్ని రికార్డులు తప్పనిసరిగా సక్రమంగా నిర్వహించాలని, సమయ పాలన పాటించాలని తెలిపారు.

శ్రీ చెంగాలమ్మ దేవస్థానంలో హుండీ లెక్కింపు

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారి పరాకామణి(హుండీ లెక్కింపు) జరిగినది. 105 రోజులకు గాను రూ"53,23,998/-లు నగదు, విదేశీ కరెన్సీ:- యుఎస్ఏ డాలర్స్-31, సింగపూర్ డాలర్ -4, సౌదీ రియాల్స్-50, యూఏఈ దిరహమ్స్-5, ఇంగ్లాండ్ పౌండ్స్-10, మలేషియా-12రింగట్స్, ఆస్ట్రేలియా డాలర్స్ -50, TVA HUNDRA KRONOR -200, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఒమన్-1, ఆదాయం చేకూరినది. ఈ కార్యక్రమములో దేవస్థానము సిబ్బంది, మెప్మా సభ్యులు, విశ్రాంతి బ్యాంకు ఉద్యోగులు, రెవిన్యూ శాఖ సిబ్బంది, దేవాదాయ శాఖ, ఇన్స్పెక్టర్ . శ్రీనివాస బాబు పర్యవేక్షణలో, సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి బి. ప్రసన్నలక్ష్మీ సమక్షంలో లెక్కింపు పూర్తి చేయుట జరిగినది.

తాగునీటి సరఫరా నిర్వహణను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు ప్రభుత్వ ఆదేశం

విశాలాంధ్ర - పెద్దపంజాణి : గ్రామాల్లో తాగునీటి సరఫరా వాహనను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు ప్రభుత్వ ఆదేశానుసారం క్రాష్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నట్లు ఆర్డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజనీర్ హేమలత తెలిపారు. పెద్దపంజాణి మండలం పెద్దకాపల్లి గ్రామపం చాయతీ గ్రామాలలో త్రాగునీటి సరఫరా మరియు పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలను ఎంపిడివో బాలాజీ పంచాయతీ విస్తరణ అధికారి శారదా దేవి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ హేమలత, ఎం సి ఓ సుధాకర్, పంచాయతీ కార్యదర్శి వినోద్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రామకృష్ణ పరిశీలించారు.

లేబర్ కోర్టు తీర్పును వెంటనే అమలు పరచాలి: ఏఐటియుసి

విశాలాంధ్ర-కోట: కోట మండలం విద్యానగర్ ఎన్.బి.కే.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల నాన్ టీచింగ్ ఉద్యోగస్తులకు అనుకూలంగా గుంటూరు లేబర్ కోర్టు ఇచ్చిన తీర్పును కళాశాల యాజమాన్యం వెంటనే అమలుపరచాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ డిమాండ్ చేశారు. కోట పట్టణంలోని షాదీమందిర్ లో మంగళవారం రౌండ్ టేబుల్ సమావేశం సిపిఐ నాయకులు షేక్. కాలేషా అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నాన్ టీచింగ్ ఉద్యోగుల యూనియన్ కు గుంటూరు లేబర్ కోర్టు అనుకూలంగా ఇచ్చిన తీర్పును కాలేజీ యాజమాన్యం అమలు పరచకుండా 2015నుండి వార్షిక ఇంక్రిమెంట్లు డిఎ,హెచ్ఆర్ఏ,పదవ పిఆర్సి ఇతర అలవెన్సులు వెంటనే చెల్లించాలని,అలాగే 2017లో లేబర్ కోర్టును ఆశ్రయించగా యాజమాన్యం వారికి అనుకూలమైన వారికే పదవ పిఆర్సి అమలుపరిచి యూనియన్ లోని ఉద్యోగులకు అమలు పరచలేదు 2020లో గుంటూరు లేబర్ కోర్టు ఇచ్చిన తీర్పు అమలు పరచలేదు 2021లో యాజమాన్యం హైకోర్టులో పిటిషన్ వేయగ ఆనాటికి చెల్లించవలసిన మొత్తంలో నాలుగు కోట్ల రూపాయలు చెల్లిస్తామని చెప్పి అమలు పరచకపోవడం సరికాదన్నారు. ఉద్యోగస్తులను 58 సంవత్సరాలకే రిటైర్డ్ చేస్తూ రిటైర్డ్ అయిన వారికి,సర్వీసులో మరణించినవారికి ఏ విధమైన బెనిఫిట్స్ చెల్లించడం లేదన్నారు.యాజమాన్యం నిరంకుశ వైఖరిని వ్యతిరేకిస్తూ యూనియన్ ఉద్యోగులు నిరాహారదీక్ష చేస్తామని ప్రకటించారు.ఈనిరాహారదీక్షకు రాజకీయాలకతీతంగా మేధావులు, కార్మిక సంఘాలు,ప్రజాసంఘాలు మద్దతు నాన్ టీచింగ్ యూనియన్ ఉద్యోగులు కోరారు.ఈసమావేశంలో టిడిపి,బిజెపి,జనసేన నాయకులు పాల్గొని యూనియన్ నాయకులకు మద్దతుగా మాట్లాడారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వ రరావు,టిడిపి.ఎంపీటీసీలు దారా సురేష్,షేక్ షంశుద్దిన్,జనసేన నాయకులు బాలసుబ్రమణ్యం, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి శశి కుమార్ ,ఏఐటీయూసీ గూడూరు అధ్యక్షులు యంబేటి చంద్రయ్య,అధ్యక్షులు ఆదెయ్య,గౌస్ బాషా,భూపతి,రమణయ్య, బాబురావు,చిల్లకూరు మండల కార్యదర్శి జి రమేష్,చిట్టమూరు మండల నాయకులు సుబ్రహ్మణ్యం, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలపై ఎంప్లాయర్స్ యూనియన్ సమావేశం

విశాలాంధ్ర - వాకాడు: విమండల కేంద్రంలోని వాకాడు ఆర్టీసీ డిపో ఆవరణంలో మంగళవారం ఏఐటియుసి ఎంప్లాయర్స్ యూనియన్ నాయకులు వెంకటేశ్వర్లు,శేఖర్ బాబు అధ్యక్షతన నిర్వహిం చిన సమావేశానికి జిల్లా సిఐటియు అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని కార్మికుల సమస్యలపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వాకాడు ఆర్టీసీ డిపో యాజమాన్యం పనిచేసే కార్మికులకు వారు ఉండేందుకు వెయిటింగ్ హాల్ ఏర్పాటు చేయాలని డిపోలో కార్మికుల సంఖ్య పెంచాలని గతంలో నేదురుమల్లి జనార్దన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో డిపో అభివృద్ధికి కొరకు ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు చేసి నిధులు విడుదల చేయించడం జరిగిందని ఈనాటికి ఆ పనులు కార్యరూపం దాల్చలేదని ఇప్పటికైనా డిపో యాజమాన్యం పై అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి డిపో అభివృద్ధికి కృషి చేయాలని ఇంత పెద్ద తీర ప్రాంతంలో ఏర్పాటు చేసిన డిపోలో కేవలం 45 సర్వీసులు నడవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని మరో 30 బస్ సర్వీసులు ఈ డిపో కి ఎంతైనా అవసరమని ఈ సమస్య మీద కూడా అధికారులు చొరవ తీసుకొని కార్మికుల పట్ల వారి సమస్యల పట్ల పరిష్కారం కోసం అధికారులు వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేయాలని డిపో పరిధిలో వాకాడులో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ శిధిలవస్తుకు చేరుకుందని అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఈ బస్టాండ్ పునర్నిర్మాణం చేపట్టాలని చంద్రశేఖర్ రెడ్డి ఈ సమావేశంలో తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఏఐటియుసి నాయకులు ఎంబేటి చంద్రయ్య, సిపిఐ నాయకులు సిహెచ్ ప్రభాకర్,శశికుమార్,ఎస్కే కాలేష పాల్గొన్నారు.

ఐఐటీలో ఈశాన్య ప్రాంత విద్యార్థులు

విశాలాంధ్ర - ఏర్పేడు : ఏర్పేడు లోని ఐఐటీ కళాశాలను ఈశాన్య ప్రాంతానికి చెందిన సుమారు 25 మంది విద్యార్థులు సందర్శించారు. స్టూడెంట్స్ ఎక్స్పీరియన్స్ ఇంటర్ స్టేట్ లివింగ్ ప్రోగ్రాం సందర్శనలో భాగంగా ఐఐటి తిరుపతి క్యాంపస్ ను వీరు సందర్శించారు. వీరికి ఐఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ కెఎస్ సత్యనారాయణ, డీన్ ఆఫ్ కాంపిటెన్సీ డెవలప్మెంట్ మరియు అవుట్ రీచ్ యాక్టివిటీ ప్రొఫెసర్ తంగిరాల అరుణ్ కళాశాల గురించి వివరించారు.

రహదారి నియమాలు పాటించాలి

- ఎంవీఐ దామోదర్ నాయుడు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: వాహన చోదకులు ప్రతి ఒక్కరూ రహదారి నియమాలు పాటించాలని శ్రీకాళహస్తి వాహన తనిఖీ అధికారి దామోదర్ నాయుడు సూచించారు. రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా మంగళవారం శ్రీకాళహస్తి మండలంలో గల కోకో కోలా పరిశ్రమ ఆవరణలో లారీ డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా దామోదర్ నాయుడు మాట్లాడుతూ... కోకో కోలా పరిశ్రమకు సంబంధించిన వాహనాలు నడిపే డ్రైవర్లు రహదారి భద్రత నియమాలు పాటించాలన్నారు. ప్రస్తుతం కోకో కోలా వద్ద ఆరు వరసల రహదారి వచ్చినందున వాహనాలు చాలా వేగంగా వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఎటువంటి పరిస్థితుల్లోనూ రోడ్డును ఒకవైపు నుంచి ఇంకోవైపుకి దాటడానికి ప్రయత్నించకూడదన్నారు. అలాగే వాహనాలు పరిశ్రమ ముందు హైవే మీదుగా పార్కింగ్ చేయరాదన్నారు. అలా చేస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ఈ నిబంధన ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని దామోదర్ నాయుడు కోరుకున్నారు. కాగా ఈ అవగాహన సదస్సు సందర్భంగా కోకో కోలా పరిశ్రమకు చెందిన ఉత్తమ డ్రైవర్లకు బహుమతులు ప్రదానం చేశారు. అదేవిధంగా డ్రైవర్లచే రహదారి నియమాలు పాటిస్తామని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో కోకో కోలా కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

జాబ్ మేళాలో 37 మంది అభ్యర్థులు ఎంపిక

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన జాబ్ మేళాలో 37 మంది అభ్యర్థులు వివిధ ఉద్యోగాలకు ఎంపిక అయినారు.స్థానిక ఎస్వీ.ఎస్ . ఎస్. సి.ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సూళ్లూరుపేటలో మంగళవారం జరిగిన జాబ్ మేళాలో 72 మంది అభ్యర్థులు హాజరైనారు. ఈ జాబ్ మేళాలో వీల్స్ ఇండియా లిమిటెడ్, హెచ్ డి బి ఫైనాన్షియల్ సర్వీసెస్, గ్రీన్ టెక్, సిసిఎల్ కాఫీ, టీవీఎస్, బ్లూ స్టార్ ఎసి, కోకోకోలా ఎఫ్ఎంసీజీ, కంపెనీలు చెందిన హెచ్ ఆర్ లు పాల్గొన్నారు. హాజరైన వారిలో 37 మంది అభ్యర్థులకు నియామక ఉత్తర్వులు అందజేశారు అని డాక్టర్ పి.విక్టోరియా రాణి, వైస్ ప్రిన్సిపాల్, జె.కె.సి. కోఆర్డినేటర్స్ సి. హెచ్. సుబ్రమణ్య శాస్త్రి, డాక్టర్ జీ.కే. ప్రసాద్, తెలియజేశారు. మరియు ఏ.పీ .స్కిల్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్స్, ఐ .హరికృష్ణ, పి .సునీల్ ఈ జాబ్ మేళాలో పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ లక్ష్మయ్యపై దాడి

- చికిత్స పొందుతూ మృతి

విశాలాంధ్ర-సత్యవేడు: దాడికి గురై తిరుపతి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సత్యవేడు మండలం ఓబుల్ రాజ్ కండ్రిగ అరుంధతి వాడకు చెందిన లక్ష్మయ్య(45) సోమవారం అర్ధరాత్రి మృతి చెందారు.ఎస్ఐ రామస్వామి కథనం మేరకు వివరాలు ఇలా.ఓబుల్ రాజు కండ్రిగ అరుంధతివాడలో చెంచయ్య కుమారుడు లక్ష్మయ్య కుటుంబం నివసిస్తున్నారు.లక్ష్మయ్య ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఓబుల్ రాజ్ కండ్రిగ గ్రామానికి చెందిన భాస్కర్ రాజు ఆయన కుమారుడు జగదీష్ ఇద్దరూ చిన్నపాండూరు వద్ద ఎరువులు కొనుక్కొని తీసుకెళ్లడానికి ఆటో తీసుకొని రమ్మని లక్ష్మయ్యను పిలిచారు.అయితే అదే సమయ ంలో ప్రయాణికులు ఉండడంతో వారిని గమ్యస్థానం చేర్చి తిరిగి వస్తానని లక్ష్మయ్య వారితో చెప్పి వెళ్లారు.అయితే ఇంతలో వేరే ఆటోను అద్దెకి తీసుకొని భాస్కర్ రాజు,జగదీష్ ఎరువులు వేసుకొని వెళ్తున్నారు.తిరుగు పయనమైన లక్ష్మయ్యకు మార్గమధ్యలో వీరు ఎదురుపడ్డారు. నన్ను పిలిచి వేరే ఆటోలో ఎలా వెళ్తారని లక్ష్మయ్య భాస్కరాజును ప్రశ్నించారు.దీంతో మాట పెరగడంతోపాటు లక్ష్మయ్యను భాస్కర్ రాజు ఆయన కుమారుడు జగదీష్ ఇద్దరు కులం పేరుతో దూషించడంతోపాటు దాడికి పాల్పడ్డారు.భాస్కర్ రాజు ఆయన కుమారుడు జగదీష్ ఇద్దరు కలిసి కట్టెతో లక్ష్మయ్యపై దాడికి పాల్పడి తీవ్రంగా కొట్టారు.దీంతో లక్ష్మయ్య స్పృహ కోల్పోయి పడిపోయాడు.ఈ క్రమంలో గ్రామస్తులు కొందరు దీన్ని గమనించి లక్ష్మయ్య ను ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతి ఆసుపత్రికి తరలించారు.ఈ క్రమంలో చికిత్స పొందుతూ లక్ష్మయ్య సోమవారం అర్ధరాత్రి సమయంలో మృతి చెందారు.కులం పేరుతో దూషణ నేపథ్యంలో ఇప్పటికే భాస్కర్ రాజు,జగదీష్ లపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదయ్యాయి.అయితే దాడిలో లక్ష్మయ్య మృతి చెందడంతో వారిద్దరిపై హత్య కేసు నమోదు చేసినట్టు ఈ సందర్భంగా ఎస్సై రామస్వామి చెప్పారు.మృతి చెందిన లక్ష్మయ్యకు ఇద్దరు పిల్లలు ఉన్నారు.నిందితులు ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది.

ఎస్‌విసిఆర్ డిగ్రీ కళాశాలలో క్యాన్సర్‌పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - పలమనేరు : ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం పలమనేర్ పట్టణంలో గల ఎస్ వి సి ఆర్ డిగ్రీ కళాశాల నందు జంతు శాస్త్రం, వృక్ష శాస్త్రం విభాగాలు సంయుక్తంగా క్యాన్సర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి ఆపై కళాశాల ఆవరణలో క్యాన్సర్ పై అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వెంకటేశులు మాట్లాడుతూ క్యాన్సర్ ను ప్రాథమిక దశలోనే నివారించడానికి అవకాశం ఉందని ఎటువంటి నిర్లక్ష్యం చేయకుండా క్యాన్సర్ వ్యాధిగ్రస్తులు ప్రారంభంలోనే డాక్టర్లు సలహాలు తీసుకొని నివారించుకోవాలన్నారు. మనుషులు తినే ఆహారపు అలవాట్లలో కూడా పెను మార్పు రావాల న్నారు. ఉదాహరణకు పొగాకు, మద్యం, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు ప్రాణాంతకమైనవని తెలిసిన కొంతమంది వాటికి బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం డాక్టర్ జయశంకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జీవనశై లులో పెను మార్పు తీసుకు వస్తేనే ఆరోగ్యంగా ఉంటారని గుర్తు చేశారు. అదే విధంగా జంక్ ఫుడ్ కు దూరంగా ఉంటూ ఆరోగ్యవంతమైన ఆరోగ్య నియమాలను ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. ప్రతిరోజు వ్యాయామం చేయడం వలన శరీరం దారుఢ్యంతోపాటు మనసు టెన్షన్ లేకుండా ప్రశాంతంగా ఉంటుందని వివరించారు. చేసే వ్యాయామం వలన కొన్ని రోగ నివారణ చర్యలకు ఉపయోగకారిగా ఉంటుందన్నారు. దురల వాట్లకు దూరంగా ఉండడం వలన మనిషిలో వ్యాధి నిరోధక శక్తి ఉత్పన్నమై ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. మనిషిలో క్యాన్సర్ లక్షణాలు బయటపడిన తర్వాత డాక్టర్లు సలహాలు తీసుకొని క్రమము తప్పకుండా మందులు వాడాలన్నారు. ప్రపంచంలో ఆరోగ్యవంతునికంటే ధనవంతుడు ఎవరూ లేరనే విషయం ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ ప్రతి ఒక్కరికి వాహన కల్పించి చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత అందరిపై ఉందనే విషయం మర్చిపోకూడదన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హేమలత, డాక్టర్ బెనజీర్, డాక్టర్ సురేష్ కుమార్, బాలాజీ, డాక్టర్ రాజేష్ బాబు, రజిని, పావని, తాసీనా, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాణిపాకంలో ఘనంగా రథసప్తమి వేడుకలు

విశాలాంధ్ర -చిత్తూరు: కాణిపాకంలో మంగళవారం రథసప్తమి వేడుకలు ఘనంగా జరిగాయి.స్వామి వారి దేవస్థానం ప్రధాన దేవాలయం కళ్యాణ వేదిక నందు రథసప్తమి సందర్భంగా సూర్యదేవుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి సూర్య నమస్కారాలు నిర్వహించడం జరిగింది, కాణిపాకఅనుబంధ దేవాలయమైన శ్రీ మణికంఠేశ్వర స్వామి వారి ఆలయం నందు సూర్య దేవుడికి ప్రత్యేక అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు ,ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు ,ఆలయ ఏఈవో రవీంద్రబాబు, ఆలయ సూపరిండెంట్ కోదండపాణి, వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, రవి, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న బాలమందిరం విద్యార్థుల

ఆదిత్యహృదయం 'సూర్యాష్టకం



విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : రథసప్తమి పర్వదినం సందర్భంగా సూర్యప్రభ వాహనసేవలో టీటీడీ శ్రీ వేంకటేశ్వర బాలమందిరంలో చదువుకుంటున్న విద్యార్థులు ఆలపించిన 'ఆదిత్య హృదయం 'సూర్యాష్టకం' సంస్కృత శ్లోకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉత్తర మాడ వీధిలోకి సూర్యప్రభ వాహనం వచ్చిన అనంతరం విద్యార్థులు లయబద్ధంగా శ్లోకాలు ఆలపి ంచారు. కొన్నేళ్లుగా బాలమందిరం విద్యార్థులు శ్లోకాలు ఆలపిస్తున్నారు. (భక్తులను అలరించిన కళా ప్రదర్శనలు) సూర్యప్రభ వాహనసేవలో వివిధ కళా బృందాల ప్రదర్శనలు భక్తులను అలరించాయి. సూర్యదేవుని వేశషధారణలు, దశావతారాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర -కోట: యోగాతో సంపూర్ణమైన ఆరోగ్యం పొందవచ్చని వ్యాయామ విద్యా విభాగాధిపతి డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని విద్యానగర్ ఎన్.బి.కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో సూర్యభగవానుని జన్మదినమైన రథసప్తమి సందర్భంగా యోగ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులచే యోగాఆసనాలను, సూర్యనమస్కాములను సాధన చేయించారు.ఈ కార్యక్రమము నకు ముఖ్యఅతిథిగా ఈ.సి.ఈ విభాగధిపతి డా.జి.హరినాథ్ రెడ్డి పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మానవ జీవితంలో సూర్యనామస్కరముల యొక్క అవస్యకతను,సాధన వలన కలిగే లాభాలను గురించి వివరించారు.అలాగే యోగ క్లబ్ యొక్క అవస్యకతను వివరించి, యోగ ఇన్ స్ట్రక్టర్ శ్రీమతి.రామభాగ్య ను అభినందించారు.ఈసంవత్సరమునకు గాను యోగ క్లబ్ నందు ఉత్తమ ప్రదర్శన కనపరచిన తృతీయ సంవత్సరం ఈ.సి.ఈ విద్యార్థి కుమారి సాహిత్యకు జ్ఞాపికను అందచేశారు.ఈకార్యక్రమములో అసిస్టెంట్ పీడీ లు కె.శోభారాణి,పి.రామ్ కూమార్,ఈ.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రేపు ఉద్యోగ మేళా

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీ విద్యాప్రకాశానంద పురుషుల డిగ్రీ కళాశాలలో ఈ నెల 6వ తేదీ గురువారం ఉదయం 10గంటలకు జేకేసీ ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ వై.నాగరాజా నాయుడు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఉద్యోగమేళాలో డైకిన్ అండ్ వీల్స్ కంపెనీ వారు పాల్గొంటారన్నారు. 10వ తరగతి నుంచి డిగ్రీ విద్యార్హత కలిగి... 18-27ఏళ్ల మధ్య వయసు గల వారు ఈ ఉద్యోగ మేళాకు అర్హులని నాగరాజా నాయుడు పేర్కొన్నారు. ఎంపికైన వారికి రూ.14,400 నుంచి రూ.16,770 వరకు నెలసరి వేతనంతో పాటు ఇతర అలవెన్సులు ఉంటాయన్నారు. ఆసక్తి గల వారు ఈ ఉద్యోగ మేళాకు హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు 9440502338 లేదా 7981473129 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని నాగరాజానాయుడు కోరుకున్నారు.

ఎన్‌బికేఆర్‌లో ప్రాంగణ ఎంపికలు

విశాలాంధ్ర - కోట: కోట మండలం విద్యానగర్ ఎన్.బి.కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ఆఖరి సంవత్సరం చదువుతున్న ఈఈఈ విద్యార్థులకు రిలయన్స్ వారు ప్రాంగణ ఎంపికలను పర్యవేక్షణలో నిర్వహించారు.టెక్నికల్ రౌండ్ లో ఎంపికైన విద్యార్థులకు చెన్నైలో ముఖాముఖిగా హెచ్ఆర్ రౌండ్ నిర్వహించారు. ఈ రౌండ్ లో ఎంపికైన విద్యార్థులకు వార్షిక వేతనం 7.5 లాక్ ఇస్తున్నట్లు కళాశాల ఎంపికల అధికారి డి.ఎన్ కిషంధర్ తెలిపారు.ఈ సందర్భంగా ప్రముఖ రిలయన్స్ కంపెనీలో అత్యధిక వేతనంతో ఎంపికైన విద్యార్థి ఎస్.కె ఇంతియాజ్ ను కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయ్ కుమార్ రెడ్డి అభినందించారు.

తుమ్మలగుంటలో వైభవంగా రథసప్తమి వేడుకలు

-సప్త వాహనాలపై కల్యాణ వెంకన్న విహారం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలో రథసప్తమి వేడుకలు ఎంతో వైభవంగా జరిగాయి. తిరుపతి నగరంతో పాటు చుట్టు ప్రక్కల ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ముఖ్యంగా రథ సప్తమి రోజున ఒకే రోజు ఉదయం నుంచి రాత్రి వరకు సప్త వాహనాల్లో భక్తులకు స్వామి వారు కనువిందు చేయనుండడంతో భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. మంగళవారం ఉదయం స్వామి వారు సూర్యప్రభ వాహనంపై గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఊరేగారు. ప్రధాన ఆలయంలోని మూలమూర్తికి ప్రత్యేక అలంకరణ, దైనందిన పూజాదికాలు నిర్వహించారు. భక్తుల గోవింద నామ స్మరణలు, కర్పూర హారతుల నడుమ స్వామి వారి వాహన సేవలు కన్నుల పండుగా జరిగాయి. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెవిరెడ్డి లక్ష్మీ దంపతులు వాహన సేవల్లో పాల్గొని స్వామి వారి మొక్కులు తీర్చుకున్నారు. సప్త వాహనాలపై కల్యాణ వెంకన్న విహారం ఉదయం 6 గంటల నుంచి 8.30 గంటల వరకు సూర్యప్రభ వాహనంపై స్వామి వారు భక్తులను కటాక్షించారు. ఆ తరువాత చిన్నశేష వాహనం, గరుడ వాహనం, హనుమంత వాహనాలపై విహరించిన స్వామి వారు భక్తులకు అభయహస్తంతో ఆశీస్సులు అందించారు. అనంతరం శ్రీవారి ఆలయ పుష్కరిణిలో వైఖానస ఆగమోక్తంగా చక్రతాళ్వార్ కు తిరుమంజనం నిర్వహించి చక్రస్నానం ఆచరించారు. అనంతరం సాయంత్రం 5 గంటల నుంచి స్వామి వారు కల్పవృక్ష వాహనం, సర్వభూపాల వాహనం, చంద్రప్రభ వాహనాలపై అధిరోహించి భక్తులకు దర్శనమిచ్చారు. రథసప్తమి పర్వదినాన సూర్యప్రభ వాహన సేవ తరువాత జరిగిన పుష్కరిణిలో సాగిన చక్రస్నానంకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

తారక రామా నగర్‌లో ఇల్లు లేని ప్రతి పేదవాడికి మూడు సెంట్లు జాగా ఇవ్వాలి

ఎర్ర జెండా పోరాటాల ఫలితంగానే తారకరామా నగర్ నిర్మాణం : సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి డిమాండ్

విశాలాంధ్ర - తిరుపతి : ఎర్రజెండా పోరాటాల ఫలితంగానే తారక రామనగర్ కాలనీ నిర్మాణం జరిగిందని తారక రామానగర్లో ఇల్లు లేనటువంటి ప్రతి పేద వాడికి మూడు సెంట్లు జాగా ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం ఉదయం 11 గంటలకు కరకంబాడి తారక రామా నగర్ వద్ద ఇల్లు లేనటువంటి పేదవారికి ఇళ్ల స్థలాలు అప్లికేషన్లు సిపిఐ నాయకత్వం ఫిలప్ చేసింది ఈ సందర్భంగా పి.మురళి మాట్లాడుతూ రేణిగుంట మండలం తారక రామానగర్లో ఉన్నటువంటి పేదలకు ఇంటి స్థలాలు అర్జీలు రాశారు రేణిగుంట మండలంలో ప్రభుత్వ భూమిని భూకబ్జాదారులు ఆక్రమించి ప్రభుత్వ భూములు కంచి వేసుంటే రెవెన్యూ అధికారులు చూసిచూడనట్టుగా వ్యవహరిస్తూ ఉన్నారని పేద ప్రజలకు మూడు సెంట్లు జాగా ఇచ్చేదానికి రెవిన్యూ అధికారులకు ఏమి అభ్యంతరం అని ఆరోపించారు. ఒక్కొక్కరికి 3 సెట్లు జాగాలు ఇవ్వాలని రెవిన్యూ అధికారుల డిమాండ్ చేశారు భారత కమ్యూనిస్టు పార్టీ అనేక పోరాటాలలో ప్రధానంగా దున్నేవాని కే భూమి నినాదం తో వేలాది ఎకరాల భూమిని రేణిగుంట మండలంలో పంచిన చరిత్ర సీపీఐ కి ఉందన్నారు. ఆ పోరాటాల ఫలితంగానే ఇల్లు లేని నిరుపేద లందరికీ ఇంటి స్థలాలు పంచిన ఘన చరిత్ర సిపిఐ దని సిపిఐ పోరాట ఫలితంగానే నేడు పాలకులు పేదలకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సీట్లు పట్టాలు మంజూరుకు శ్రీకారం చుడుతున్నాయని అన్నారు. ప్రభుత్వాలు పక్షపాత వైఖరి బుద్ధితో పేదలను మోసం చేస్తున్నారని అందుకోసమే సిపిఐ పార్టీగా ప్రభుత్వ పోరంబోకు భూముల్లో ఎర్రజెండాలు పాతి ఇల్లు లేని నిరుపేద లందరికీ ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టబోతున్నదని అందుకోసం అర్హులైన పేదలను గుర్తించడానికి ఇళ్ల స్థలాల దరఖాస్తులను పేదవారి దగ్గరనుంచి స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు ఫిబ్రవరి 10వ తేదీన ఇళ్ల స్థలాల కోసం జరిగే పోరాటంలో ఇండ్లు లేని నిరుపేదలందరూ రేణిగుంట మండల కార్యాలయం వద్దకు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రేణిగుంట మండలం ఏఐటియుసి మండల కార్యదర్శి కార్తీకు భాను దాము ముని హరి వాణి అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన ఎన్నికల హామీలను నెరవేర్చాలి

అంగన్వాడీలకు జీతాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించండి అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి
అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ,ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య డిమాండ్

విశాలాంధ్ర - పుత్తూరు : నగరిలో ఉన్న అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటియుసి అనుబంధం) యూనియన్ జనరల్ బాడీ సమావేశం ఆ యూనియన్ నాయకులు శాంతి మునెమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న నాయకులు ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య, రాష్ట్రంలో అంగన్వాడీలో పనిచేసేటువంటి అంగన్వాడీ టీచర్లకు జీతాలు పెంచాలని అదేవిధంగా వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అనేక పోరాటాలు చేస్తున్నప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించడం లేదు.ఇప్పటికైనా రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు సమ్మెలో ఉన్న సందర్భంలో మేము అధికారానికి వస్తే జీతాలు పెంచి అంగన్వాడీ సమస్యలు పరిష్కారిస్తామని హామీ ఇవ్వడం జరిగింది .అధికారానికి వచ్చి ఎనిమిది నెలలు పూర్తి అవుతున్న అంగన్వాడి సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నవి. అంగన్వాడీలకు జీతాలు పెంచి గ్రాట్యువిటీ అమలు చేయాలని మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్ వాడీలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా మరల అంగన్వాడీలు మరొక పోరాటానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య , ఏ ఐ టి యు సి సీనియర్ నాయకులు వేలన్ సమక్షంలో నగరి అంగన్వాడి ప్రాజెక్టు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటియుసి అనుబంధం)నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది ప్రాజెక్ట్ అధ్యక్షురాలుగా బుజ్జి కార్యదర్శిగా మునెమ్మ కోశాధికారిగా శాంతి వర్కింగ్ ప్రెసిడెంట్ గా కస్తూరి ఆర్గనైజింగ్ సెక్రటరీగా విజయ ఉపాధ్యక్షులుగా రమణమ్మ సాయం కార్యదర్శిగా నీరజ ఎన్నుకోవడం జరిగింది.

సూర్య ప్రభ వాహనంపై అళగనాథుడు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలో రథసప్తమి పండుగను ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. గూడూరు పట్టణంలోని శ్రీ అళగనాథ స్వామి దేవస్థా నంలో స్వామివారు సూర్య ప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. మంగళ వాయి ద్యాలతో వేద పండితుల ఆధ్వర్యంలో స్వామివారి మాడ వీధి ఉత్సవం సాంప్రదా యబద్ధంగా నిర్వహించి తూర్పు వీధిలోని నాలుగు కాళ్ల మండపంలో స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి హారతులు సమర్పించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

టోల్ ప్లాజా సమీపంలో రోడ్డు ప్రమాదం

విశాలాంధ్ర-చిల్లకూరు: జాతీయ రహదారిపై మంగళవారం ఓ ప్రైవేటు ప్రయాణీకులు ప్రయాణం చేస్తున్న బస్సు మరియు రాష్ట్ర రహదారి రవాణా సంస్థ బస్సు ఢీకొనడంతో జరిగిన ప్రమాదంలో పలువురు తీవ్ర గాయాలపాలయ్యారు. క్షతగాత్రులను సమీపంలోని గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఉన్నారు. చిల్లకూరు పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పెండింగ్ ఉన్న బిపిఎస్., ఎల్ఆర్ఎస్‌కి

దరఖాస్తు చేసుకోండి: కమిషనర్

విశాలాంధ్ర - తిరుపతి : 2019వ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు జారీచేసిన బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం-2019 నందు అనుమతి లేని , విరుద్ధముగా నిర్మించిన భవనములను క్రమబద్ధీకరణకు మార్చి 31 లోపు దరఖాస్తు చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. 2019 వ సంవత్సరంలో అర్జి సమర్పించి ఇప్పటికీ క్రమబద్ధీకరణ కాకుండా పెండింగ్ లో ఉన్న అర్జీదారులకు మార్చి 31 వ తేదీవరకు మరో అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. అలాగే 2020వ సంవత్సరంలో ప్రభుత్వం జారీచేసిన లేఅవుట్ రేగులరైజేషన్ స్కీం-2020 నందు అనుమతిలేని లేఅవుట్లు, ప్లాట్లు కమబద్ధీకరించుకోవడానికి మరో అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. భవనాలు క్రమబద్ధీకరిం చుకోవడం వలన ప్రత్యేకంగా ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ పొందవలసిన అవసరము లేదని, భవిష్యత్తులో భవన నిర్మాణ ఫీజు లో మినహాయింపు ఉంటుందని, ఆస్తిపన్ను పై ఎటువంటి పెనాల్టీ ఉండదని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ ఆ ప్రకటనలో తెలిపారు.

ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి

- డిఆర్ఓ

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లాలో బుధవారం నుంచి జరగనున్న ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని డి ఆర్ ఓ కె. మోహన్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం జిల్లా సచివాలయం లోని డి ఆర్ ఓ ఛాంబర్ వద్ద గల సమావేశపు మందిరంలో ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు 2025 లో భాగంగా బుధవారం నుంచి ఈ నెల 20 తేదీ వరకు మూడు విడతల్లో మొదటి, ద్వితీయ సంవత్సరానికి సంబందించి ప్రాక్టికల్ పరీక్షలను 69 సెంటర్ల(ఒకేషనల్ సెంటర్లతో కలిపి)లో నిర్వహించడం జరుగుతుందని, మొదటి, ద్వితీయ సంవత్సరానికి సంబందించి 12,311 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. ఒకేషనల్ కోర్సులకు సంబందించి బుధవారం నుండి 9 వ తేదీ వరకు 11 కేంద్రాలలో నిర్వహించడం జరుగుతుందనన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు వారు చర్యలు చేపట్టాలని, సకాలంలో విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ఆర్‌టిసి వారు బస్సులను నడపాలని, పరీక్షా కేంద్రాలలో విద్యుత్ అంతరాయం లేకుండా ట్రాన్స్కో అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించుటలో సంబందిత శాఖల అధికా రులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్ ఐ ఓ సయ్యద్ మౌ లా, స్పెషల్ ఆఫీసర్ దయానంద రాజు, జిల్లా పరీక్షల నిర్వాహణ కమిటీ సభ్యులు బాల సుబ్రమణ్యం రాజు, నిర్మలా కుమారి, శరత్ చంద్ర శేఖర్, హేమలత, వెంకటరమణ రెడ్డి, చిత్తూరు డి వై ఈ ఓ చంద్రశేఖర్ ఇతర సంబందిత అధికారులు పాల్గొన్నారు.

మంత్రి సత్య కుమార్ యాదవ్‌కి కోలా ఆనంద్ ఘన స్వాగతం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ, వైద్య, విద్య శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్‌కు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ ఘన స్వాగతం పలికారు. తిరుపతికి విచ్చేసిన మంత్రిని తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంలో కలంకారీ పట్టు వస్త్రంతో సత్కరించి కోలా ఆనంద్ ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం మంత్రిని శ్రీకాళహస్తీశ్వరా స్వామివారి దేవస్థాన శేషవస్త్రం కప్పి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. తదుపరి శ్రీకాళహస్తి నియోజకవర్గ బీజేపీ నేతలు, కార్యకర్తలు పుష్పగుచ్చాలుతో మంత్రిని సత్కరించారు. ఈ స్వాగత కార్యక్రమంలో నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మాడ వీధుల్లోని గ్యాలరీలలో టిటిడి ఈవో పరిశీలన

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : రథసప్తమి సందర్భంగా మాడ వీధుల్లోని గ్యాలరీలలో భక్తుల సౌకర్యాలను టిటిడి ఈవో జె.శ్యామల రావు పరిశీలించారు. ఈ సందర్భంగా భక్తులకు ఉదయం అన్నప్రసాదాలు, తాగునీరు, పాలు సౌకర్యాలను భక్తులను అడిగి తెలుసుకున్నారు. సోమవారం రాత్రి నుంచి క్రమంగా అన్నప్రసాదాలు అందుతున్నాయని భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. గ్యాలరీలలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. వాహన సేవల విరామ సమయాల్లో గ్యాలరీలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. గ్యాలరీలలో ఉన్న వివిధ ప్రాంతాల భక్తులతో మాట్లాడారు. భక్తులు ప్రశాంతంగా వాహన సేవలను వీక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిటిడి జేఈవో వి వీరబ్రహ్మం, సిఈ సత్యనారాయణ తదితర అధికారులు పాల్గొన్నారు.

శృతికి ఎస్వీయూ డాక్టరేట్

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగ పరిశోధక విద్యార్థిని ఎస్. శృతి డాక్టరేట్ పొందారు. యాన్ ఎఫీషియంట్ అప్రోచ్ ఫర్ ఐడెంటిఫికేషన్ ఆఫ్ ఫైర్ యూజింగ్ డీప్ లెర్నింగ్ టెక్నిక్స్' అంశంపై సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు ప్రొఫెసర్ బి. అనురాధ పర్యవేక్షకులుగా వ్యవహరించారు. శృతి రూపొందించిన ఐదు పరిశోధనా వ్యాసాలు ప్రముఖ జర్నల్స్ ప్రచురితమయ్యాయి. రెండు అంతర్జాతీయ సదస్సులో పాల్గొని పరిశోధనా పత్రాలు సమర్పించారు. ఫైర్ డిటెక్షన్ అంశంపై రాసిన పరిశోధనా వ్యాసానికి పాండిచ్చేరి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఉత్తమ పరిశోధనా పత్రం అవార్డు ఇచ్చారు. ఈ మేరకు ఎస్వీయూ పరీక్షల అధికారి దామ్లా నాయక్ తెలిపారు.

జిల్లా కలెక్టర్‌ను కలిసిన మత్స్యకార నాయకులు

విశాలాంధ్ర - తడ : తడ మండల మత్స్యకారుల నాయకులు మంగళ వారం జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ను తడ మండల మత్స్యకార నాయ కులు ఇరకం దీవి విద్యార్థులకు బోటును మం జూరు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఫ్లెమింగో ఫెస్టివల్ సందర్భంగా బీములవారి పాలెం పడవల రేవుకు వచ్చిన కలెక్టర్కు మత్స్యకార నాయకులు ఇరకం దీవి విద్యార్థులకు బోటు మంజూరు చేయాలని విన్నవించుకోగా అందు కు సానుకూలంగా స్పందించిన కలెక్టర్ మంజూరు చేస్తానని హామీ ఇవ్వ డంతో మంగళవారం సూళ్లూరుపేట శాసనసభ్యులు నెలవల విజయశ్రీ ఆదేశాలతో తడ మండల మత్స్యకార నాయకులు బొమ్మన శ్రీధర్ ఆధ్వర్యంలో కలెక్టర్‌ను కలిసి బోటు మరియు ప్లాట్ ఫాం మం జూరు చేయాలని వినతిపత్రం అందజేయడంతో అందుకు సానుకూలంగా స్పందించిన కలెక్టర్ వెంకటేశ్వర్ ఇరకం విద్యార్థుల కొరకు బోటుతో పాటు ఇరకం దీవికి రెండు ఫ్లాట్ ఫాం తో పాటు భీముల వారి పాలెం పడవల రేవు వద్ద కూడా రెండు ఫ్లాట్ ఫాం మంజూరు చేస్తానని సానుకూలంగా స్పందించారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మన శ్రీధర్ తెలిపారు. ఈయనతో పాటు మత్స్యకార నాయకులు జయపాల్, పరుమన్ , మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

శ్రీసిటీని సందర్శించిన జపాన్-ఎహైమ్‌రాష్ట్ర ప్రతినిధుల బృందం

విశాలాంధ్ర- సత్యవేడు: పెట్టుబడి అవకాశాల పరిశీలనలో భాగంగా జపాన్‌లోనిఎహైమ్‌రాష్ట్రానికి చెందిన 25 మంది ఉన్నత స్థాయి ప్రతినిధి బృందంశ్రీసిటీని సందర్శించింది. గవర్నర్‌టోకిహిరో నకమురా నేతృత్వంలో విచ్చేసిన బృందానికిశ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి సాదర స్వాగతం పలికారు. శ్రీసిటీప్రత్యేకతలు,వివిధ రంగాలకు చెందిన అంతర్జాతీయ పరిశ్రమల ఉనికి గురించి వివరించారు. ఎహై మ్కుచెందిన వ్యక్తిగతసంరక్షణ ఉత్పత్తుల తయారీ పరిశ్రమ యూనిచార్మ్ సహా 30కు పైగా జపాన్‌కంపెనీలఏర్పాటుతో దేశంలో రెండవ అతిపెద్దజపనీస్ పరిశ్రమల కేంద్రంగాశ్రీసిటీ అవతరించిందని చెప్పారు. గవర్నర్ అడిగిన ఓ ప్రశ్నకు సమాధానమిస్తూ ఆంధ్రప్రదేశ్ పెట్టుబడిదారుల అనుకూల విధానాల నుడా. సన్నారెడ్డి హైలైట్ చేశారు. వేగవంతమైన అనుమతులు, రంగాలవారి నిర్దిష్ట ప్రోత్సాహకాలు, 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' తదితర అంశాల గురించి వివరించారు. శ్రీసిటీలో పరిశ్రమల స్థాపనతో బలమైన ఉనికిని చాటాలంటూ ఎహైమ్ రాష్ట్ర పారిశ్రామికవేత్తలను ఆయన ఆహ్వానించారు. ప్రపంచ శ్రేణి పారిశ్రామికపార్కునుఅభివృద్ధి చేయడంలో యాజమాన్య కృషిని అభినందించినగవర్నర్ నకమురా ,శ్రీసిటీలోని విశాలస్థలం,అద్భుత మౌలిక సదుపాయాలు, పెట్టుబడి దారులకు అనువైన పారిశ్రామిక వాతావరణాన్నిప్రశంసిం చారు .శ్రీసిటీలో ఉన్నజపనీస్ పారిశ్రామిక ప్రవాస సిబ్బందిపట్లకనబరుస్తున్న శ్రద్ధనుకొనియాడుతూ, శ్రీసిటీతో బలమైన వ్యాపార బంధం కోసం తాము ఎదురు చూస్తున్నా మనివ్యాఖ్యానించారు. ప్రతినిధి బృందంలో ఎహైమ్ అసెంబ్లీ ఛైర్మన్‌హిరోమాసా మియాకే తో పాటు ప్రభుత్వం, బ్యాంకింగ్ రంగం,వివిధ వ్యాపార సంఘాల ఉన్నతాధికారులు పాల్గొ న్నారు. శ్రీసిటీ అధునాతన మౌలిక వసతులనువీక్షించిన ప్రతిని ధులు, డైకిన్ ఏసీల తయారీ పరిశ్రమను సందర్శించి, అక్కడ కార్యకలాపాలను పరిశీలించారు. ప్లాంట్ అధికారులతో చర్చించారు. కాగా,సుమిటోమో వంటి ప్రధాన సంస్థల ఉనికితోనౌకా నిర్మాణం, కాగితం తయారీ, రసాయనాలు, ఖచ్చితత్వ యంత్రాల తయారీకిఎహైమ్ రాష్ట్రంప్రధాన కేంద్రంగా ఉంది.

ఆరుగురు ఎర్రచందనం స్మగ్లర్ల అరెస్టు

9ఎర్రచందనం దుంగలు స్వాధీనం - పారిపోయిన వారి కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు

విశాలాంధ్ర - తిరుపతి : అన్నమయ్య జిల్లా వీరబల్లి ఫారెస్టు బీటు పరిధిలో ఆరుగురు ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్టు చేయడంతో పాటు, వారి నుంచి 9ఎర్రచందనం దుంగలను ఎర్రచందనం టాస్క్ ఫోర్సు అధికారులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ . పీ శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీ జి. బాలిరెడ్డి మార్గనిర్దేశకంలో ఆర్ఐ (ఆపరేషన్స్) కే. సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్‌ఎస్‌ఐ కేఎస్కే లింగాధర్ టీమ్ స్థానిక ఎఫ్బీఓ జి అనిల్ కుమార్ తో కలసి, సోమవారం నుంచి అన్నమయ్య జిల్లా వీరబల్లి అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. వీరు ఆ ప్రాంతంలోని ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లను తనిఖీ చేసుకుంటూ వెళుతూ మంగళవారం ఉదయం వీరబల్లి మండలం జరికోన వద్దకు చేరుకున్నారు. అక్కడ కొంత మంది వ్యక్తులు ఎర్రచందనం దుంగలను మోసుకుని వెళుతూ కనిపిం చారు. వారిని హెచ్చరించినా ఖాతరు చేయకపోవడంతో వారిని చుట్టుముట్టే ప్రయత్నం చేశారు. కాగా వారిలో కొందరు పారిపోగా వెంబడించి ఆరుగురిని పట్టుకోగలి గారు. ఆ ప్రాంతంలో వెతుకగా 9ఎర్రచందనం దుం గలు లభించాయి. పట్టు బడిన వారిని తమిళనాడు రాష్ట్రానికి చెందిన వారిగా గుర్తించారు. వారిని అరెస్టు చేసి, దుంగలతో సహా తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్‌కు తరలించారు. పారి పోయిన వారి కోసం ముమ్మరంగా గాలి ంపు చర్యలు చేపట్టారు ఈ కేసును నమోదు చేసుకున్న ఎస్ఐ ఎండీ రఫీ కేసు నమోదు చేసు కుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ సమావేశంలో డీఎస్పీలు వి. శ్రీనివాస రెడ్డి, ఎండీ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో
దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను.
ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.
పనిచేయవలసిన మండలాలు :
తిరుపతి, నాయుడుపేట, పిచ్చాటూరు, నాగలాపురం, నగరి, డక్కిలి, సదుం, పూతలపట్టు, ఐరాల, తవణంపల్లి, యాదమరి, బైరెడ్డిపల్లె, శాంతిపురం, గుడుపల్లె, చిత్తూరు రూరల్, పాలసముద్రం
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబరు: 94909 52134